మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 24.07.2026 | సంపుటి : 01 | సంచిక : 203 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 24.07.2026 | Volume : 01 | Issue :203 | Pages : 12 | Cost : 2/- |







## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూలై 23 :** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందిం చారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా

మిగతా 2లో.

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన



**న్యూఢిల్లీ,జూలై 23 :** నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని

మిగతా 2లో.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా

టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు

కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



**న్యూఢిల్లీ,జూలై 23 :** జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య

మిగతా 2లో.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 23 :** గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే

మిగతా 2లో.



## పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

**న్యూఢిల్లీ,జూలై 23 :** పార్లమెంటులో ప్రతిష్టంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత

మిగతా 2లో.

## ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

- అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష
- కార్యాచరణతో ముందుకు సాగాలని సూచన



**సిద్దిపేట,జూలై 23 :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. దీనినుంచి బయటపడేలా కార్యాచరణతో సాగాలని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో.

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

● నాణ్యతలో రాజీపడకుండా సరఫరా ● క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు ● అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్‌జూలై 23 :** యూనిఫాంలు పంపిణీ చేసిన తర్వాత వాటి నాణ్యత, సైజు ఇతర అంశాలపై ప్రతి విద్యార్థి నుంచి వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా వచ్చే ఏడాది పంపిణీ, వాటి రంగులు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల అందజేతపై

మిగతా 2లో.



## గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

- క్షమాపణలు చెప్పకుంటే లీగల్ చర్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,జూలై 23 :** 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడిందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా ఒక్కసారైనా వ్యవహరించాలని సూచించారు. పేపర్ లీక్ వంటి అత్యంత దురదృష్టకర ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తూ తప్పుడు ప్రచారం చేయడం ముఖ్యమంత్రి పదవికే మచ్చ తెచ్చే చర్య అని ఆయన ఆరోపించారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు, తన కుటుంబానికి లేదా తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో చేసిన ఆరోపణలపై క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయపరమైన

మిగతా 2లో.









## మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

- పేదలకు ఇళ్లు కడితే... ఎందుకంత కడుపుమంట?
- పదేళ్లు చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే... విష ప్రచారమా?
- కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో పేదలకు వాటా ఇస్తే తప్పా?
- రూ. 60 లక్షల విలువైన ఇంటిని ఆరు లక్షలకే ఇస్తుంటే బీఆర్ఎస్ కు కడుపుమంట
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను దగా చేసింది బిఆర్ఎస్
- ఇండ్ల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్,జూలై 23 :** హైదరాబాద్ మహానగరం నడిబొడ్డులో పేదలకు గౌరవ ప్రదమైన సొంతింటిని అందించాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూసి బీఆర్ఎస్ నాయకత్వం తీవ్ర అసహనానికి గురవుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలోనే వారి సొంతింటి కలను నెరవేర్చడానికి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ఇళ్ల కోసం స్థానికంగా

మిగతా 2లో.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)
బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు.

పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

(మొదటి పేజీ తరువాయి)
నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్‌ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్‌ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్‌ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు.

# ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం

(మొదటి పేజీ తరువాయి)
ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి కరవు పరిస్థితిలో ఆరుతడి పంటలు వేయాలని అన్నదాతలకు సూచిస్తున్నామని అన్నారు. గ్రౌండ్ వాటర్ రోజురోజుకూ పడిపోతోందని.. దీనిని పెంచేందుకు ప్రత్యేక యాక్షన్ ఎ÷-లాన్ ద్వారా ముందుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. వీబీజీ రాంజీ ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలు తవ్వే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తాగునీటి సరఫరా, సాగునీటి నిర్వహణ, పశుగ్రాసం, చెరువుల్లో నీటి నిల్వలు, ఇతర అత్యవసర చర్యలపై సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ పెంపునకు ఇంకుడు గుంతల తవ్వకం, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాలని సమావేశంలో నిర్ణయించారు.

# మహానగరం నడిబొడ్డున పేదోడికి ఇల్లు ఉండొద్దా..?

(మొదటి పేజీ తరువాయి)
అందుబాటులో ఉన్న మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మీసేవ వాట్సాప్ నెంబర్ (8096958096), వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో వారు చేయలేని పనిని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విష ప్రచారాలతో రాజకీయ లబ్ధిపొందాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పేదల సొంతింటి కలను నెరవేర్చలేక పోయింది. నగరంలోనే పుట్టి పెరిగి అక్కడే జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు నగర నడిబొడ్డులో సొంతింటిని సమకూర్చ వలసిన బాధ్యతను విస్మరించి, వారిని నగరానికి దూరంగా నెట్టివేసింది. ఉద్యోగా లు, ఉపాధి, పిల్లల చదువులు, వైద్య సౌకర్యాలకు దూరంగా 30?40 కిలోమీటర్ల దూరంలో కనీస వసతులు కల్పించకుండా అరకొరగా ఇళ్లను నిర్మించి అదే పేదల సంక్షేమమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

మార్కెట్ విలువ తొలి విడతలో ప్రారం భించనున్న 16 నియోజకవర్గాలలో రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందన్నారు.

క్యూర్ పరిధిలో తొలి విడతగా ప్రయోగాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇళ్లలో యాజమాన్య హక్కుల రిజర్వేషన్‌కు సంబంధించి ఎస్సీలకు 14 శాతం, ఎస్టీలకు 5శాతం, బిసీలకు 16 శాతం, దివ్యాంగులకు 5 శాతం , ప్రభుత్వ అవుట్ సోర్సింగ్, 4వ తరగతి ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు 10 శాతం చొప్పున మొత్తం 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాం.

ఈ 50 శాతం రిజర్వేషన్లలో కూడా 30 శాతం మహిళలకే కేటాయిస్తున్నాం. మిగిలిన 50 శాతం వాటా జనరల్ కేటగిరీలో కేటాయిస్తాం. పేద మధ్యతరగతి ప్రజల మీద బిఆర్ఎస్‌కు... ఆ పార్టీ లోని దొరలకు ఏ మాత్రం అభిమానం, ప్రేమ ఉంటే విష ప్రచారాన్ని మానుకుంటారని ఆశిస్తున్నాను. ఈ విష ప్రచారాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తే జూబ్లీ హిల్స్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో పట్టిన గతే రాష్ట్ర వ్యాప్తంగా పడుతుందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# యువత గొంతు నొక్కితే పతనం తప్పదు

## - బిజెపికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్,జూలై 23 :** యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమన మంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు.యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు.2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు.

# గ్లోబరీనా సంస్థతో నాకు సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)
చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించి తమ న్యాయ బృందం త్వరలోనే ముఖ్యమంత్రికి లీగల్ నోటీసు పంపనున్నట్లు వెల్లడించారు. అలాగే, ముఖ్యమంత్రి తరచూ తనపై అసభ్యకరమైన, ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నప్పటికీ వాటికి తాను ఎక్కువగా స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తన మౌనం ఆరోపణలను అంగీకరించినట్లు కాదని, నిరాధార విమర్శల స్థాయికి దిగజారి వాదించడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.

# పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

(మొదటి పేజీ తరువాయి)
చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు!

పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)
పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)
12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల లు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంల నాణ్యతలో రాజీపడబోమని సీఎం తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పిల్లలందరికీ యూనిఫాం అందజేయాల్సినదేనని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించనని సీఎం హెచ్చరించారు. మహిళా సంఘాలు కుట్టు పని వేగవంతం చేసేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్యకు సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు యూనిఫాంల అందజేతలో అడ్డగోలుగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. తాము వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని, నాణ్యమైన యూనిఫాంలు అందిస్తామని తెలిపారు. పేద పిల్లల కోసం పని చేస్తున్నామని అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వచ్చే సంవత్సరం జూన్ 2వ తేదీ నాటికే విద్యార్థులకు యూనిఫాం అందేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు బాల మాయా దేవి, షఫీ ఉల్లా, విజయేంద్ర బోయి, దివ్య పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

(మొదటి పేజీ తరువాయి)
సూచించారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని చంద్రబాబు సూచించారు. 'ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్' విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసింగ్ ఉండాలని చెప్పారు. నేరాలను అరికట్టడమే కాకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా చేయగలిగితే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొన్ని రాజకీయ పార్టీలు నేరాలకు కూడా వెనుకాడటం లేదని చంద్రబాబు అన్నారు.

పాస్టర్ ప్రవీణ్ ఘటనలో జరిగిన దుష్ప్రచారాన్ని పోలీసులు సమర్థంగా తిప్పికొట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో కొంత పురోగతి సాధించినప్పటికీ, ఇంకా పూర్తిస్థాయిలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. గంజాయి మత్తులో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని సమర్థంగా నియంత్రించామని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

# మైసమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 23:** పెద్దపల్లి పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ గణపతి నిర్మల, మున్నూరుకాపు సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్, మున్నూరుకాపు నాయకులు అమెరిశెట్టి రామస్వామి, పూదరి శ్రీనివాస్, గణపతి రాజేష్, ఎంబడి గట్టయ్య, బూత్కూరి నర్సింగ్, గాండ్ల చంద్రమౌళి, ఎంబడి రాజుతో పాటు మున్నూరుకాపు యువ నాయకులు, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

# మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు కల్పించాలి

- అక్కపాక సంపత్ కుమార్.
- మాదిగ జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో ఈరోజు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగం రాజకీయ పదవులు నామినేటెడ్ పోస్టులు సంక్షేమ పథకాల అమలులో తగిన అవకాశాలు కల్పించాలని మాదిగ జేఏసీ నాయకుడు అక్కపాక సంపత్ కుమార్ అన్నారు రాష్ట్ర అభివృద్ధిలో మాదిగ సమాజం కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన స్థాయిలో ప్రాతినిధ్యం లభించడం లేదు సామాజిక న్యాయం సమాన అంశాల అవకాశాల సూత్రాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని అన్నారు మాదిగలకు విద్య ఉపాధి ఆర్థికఅభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రభుత్వ నిర్ణయాల్లో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు

# సార్ నిర్వహణపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించిన మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్




**ప్రజావాణి మిర్యాలగూడ జులై 23** మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించిన సార్ కార్యక్రమ నిర్వహణపై మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, హాజరై పార్టీ నాయకులు, మండల ఇంచార్జ్ లు , వార్డు ఇంచార్జ్ లు, ముఖ్య కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 82.59 శాతం అయినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో జరుగుతున్న ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ రోజు వరకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, నేతృత్వం లోమిర్యాలగూడ నియోజకవర్గం లో పూర్తి అయిన ఓటర్ల మ్యాపింగ్ పై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేస్తున్న కృషిని అభినందిస్తూ సంతృప్తిని వ్యక్తం చేసారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే మండలాల వారీగా సార్ కార్యక్రమ పురోగతిని తెలుసుకుని, అవసరమైన సూచనలు చేస్తూ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహిం చాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నబీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాలావత్ రవీందర్ నాయక్, నల్లమోతు సాంబశివ రావు, భూక్య రాంబాబు, అరుణ్ కుమార్, గణేష్, కృష్ణా నాయక్, మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, మండల ఇంచార్జ్‌లు, బూత్ స్థాయి నాయకులు, బి ఎల్ ఎలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందోల్ కుమ్మరిగూడెం డబుల్ బెడ్‌రూమ్ బాధితుల ఆవేదన

- డ్రైనేజీ, నీటి సమస్యలతో అవస్థలు.. వర్షం వస్తే జలమయంగా మారుతున్న కాలనీ





**మన సమగ్ర ప్రజావాణి జూలై 23 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కుమ్మరిగూడెం గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న మాకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు సరైన న్యాయం జరగడం లేదని బాధితులు వాపోతున్నారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యలు వున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లన్నీ నీటితో నిండిపోవడంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి, వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మురుగునీరు నిలిచిపోవడంతో దోమలు, ఈగలు పెరిగి చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. డ్రైనేజీ కాలువ నిర్మాణానికి నిధులు విడుదలైనప్పటికీ, కాలువ తవ్వే విషయంలో గ్రామ ప్రజలు అడ్డుపడుతున్నారని బాధితులు తెలిపారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కాలువ నిర్మాణం అత్యవసరమని, అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఇకనైనా తమ సమస్యలను పరిష్కరించి, కుమ్మరిగూడెం డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని, నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట కార్యాచరణ..!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రాష్ట్రంలో నెలకొన్న 'ఎల్ నినో' తీవ్ర వాతావరణ పరిస్థితుల వల్ల ఖమ్మం జిల్లా ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొకుండా పటిష్ట కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ దిశగా ప్రజా ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగు వేసింది. జిల్లావాసులకు ఎలాంటి తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని గత సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు యంత్రాంగం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.

వేగంగా నీటి తరలింపు

భద్రాచలం వద్ద ఉన్న దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి వెనుక జలాలను నాగార్జునసాగర్ ఎన్ ఎస్ పి మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నేరుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు.



క్షేత్రస్థాయిలో డిప్యూటీ సీఎం పరిశీలన..

గురువారం నాడు ఎన్ఎస్పీ మెయిన్ బ్రాంచ్ కాలువకు వేగంగా వస్తున్న గోదావరి జలాలను డిప్యూటీ సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని, తరలింపు ప్రక్రియను సమీక్షించిన ఆయన అధికారులకు పలు కీలక



సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువులను ఈ గోదావరి జలాలతో త్వరితగతిన నింపాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాస చారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రైవేట్ పాఠశాలల తనిఖీలో ఎంఈఓ.. నిబంధనలు పాటించాలని ఆదేశం

- అర్హత కలిగిన ఉపాధ్యాయులతోనే బోధన చేపట్టాలి
- ఆటల పీరియడ్ తప్పనిసరిగా నిర్వహించాలి

**ఆర్మూర్ టౌన్, జూలై 23 (మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజ గంగారాం గురువారం రోజున పలు ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ భారతి పాఠశాల, శ్రీ భాషిత పాఠశాల, శ్రీచంద్ర పాఠశాలలను సందర్శించి విద్యా ప్రమాణాలు, బోధన, మౌలిక సదుపాయాలు, పాఠశాల నిర్వహణను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే విధుల్లో కొనసాగించాలని ఎంఈఓ యాజమాన్యాలకు ఆదేశించారు. విద్యార్థుల మరుగుదొడ్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజూ ఆటల పీరియడ్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థుల కు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు



నవీకరించి, అవసరమైన మార్పులు, చేర్పులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ప్రైవేట్ పాఠశాల తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ స్పష్టం చేశారు.




# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

- బిజెపి మండల అధ్యక్షులు భరత్

**ప్రజావాణి వేములపల్లి జూలై 23** వేములపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసంనీ కాంగ్రెస్ ముట్టడికి నిరసనగా అలాగే రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, అరెస్టుకు నిరసనగా రాహుల్ గాంధీ, దిష్టిబొమ్మ ను స్థానిక మండల కేంద్రంలో దగ్గం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, మాట్లాడుతూ నీట్ విద్యార్థుల ముసుగులో కాంగ్రెస్ పార్టీ, అల్ట్రా లెఫ్ట్ మరియు దేశ వ్యతిరేక శక్తులను కలుపుకుని దేశంలో మరోసారి విభజన రాజకీయాలకు తెరలేపుతోంది అని పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడిగా సభలో ప్రజా సమస్యల గురించి మాట్లాడాల్సిన రాహుల్ గాంధీ, ప్రధాని నివాసం ముందు



నిరసనల పేరుతో డ్రామాలు ఆడటం ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధంనీట్ అంశంపై కేంద్ర ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నా, మాట్లాడటానికి సరైన విషయం లేకే ఆయన పార్లమెంట్ ను వదిలేసి రోడ్ల మీద కాలయాపన చేస్తున్నరనిఈ నిరసనల్లో చైనా, పాకిస్థాన్ లకు మద్దతు పలికే వ్యక్తులు, ఆర్టికల్ 370ని మళ్ళీ తేవాలని అడిగేవాళ్ళు, దేశ వ్యతిరేక నినాదాలు చేసే జమాతే ఇస్లామీ లాంటి వాళ్ళు రాహుల్ గాంధీకి మద్దతు తెలుపుతున్నారు. ఈ దేశ వ్యతిరేక శక్తుల డ్రామాలకు తెలంగాణ ముఖ్యమంత్రి కూడా వత్తాసు పలకడం అత్యంత విచారకరంఅని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లేదు లవయ్య, బిజెపి వార్డు సభ్యులు పెదమాం ప్రసాద్, పగిడిపల్లి సోమయ్య, బిజెపి సీనియర్ నాయకులు పగిళ్ల భాస్కర్, బిజెపి యువ నాయకులు ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేఖర్, ఆలకుంట్ల మధు, కుంచం మహేష్, సంతోష్, పాలడుగు శంకర్, కిషన్ నాయక్, గోపి, మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని కూరగాయల మార్కెట్‌కు పనకంటి కిషన్‌రావు పేరు పెట్టాలి: కొండేల మారుతి

**మంథని నియోజకవర్గ ప్రతినిధి , జూలై 23 ప్రజావాణి:** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో సుస్థిర సంబంధాలు కలిగి ఉన్నప్పటికీ వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా ప్రజాసేవకు అంకితమైన స్వర్గీయ పనకంటి కిషన్‌రావు స్మారకార్థంగా మంథని కూరగాయల మార్కెట్‌కు ఆయన పేరు పెట్టాలని సామాజిక కార్యకర్త కొండేల మారుతి కోరారు. పనకంటి కిషన్‌రావు 97వ జయంతి సందర్భంగా మంథని విద్యార్థి యువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం జయంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోటికారి కిషన్ అధ్యక్షత వహించగా, పనకంటి చంద్రశేఖర్ దీపప్రజ్వలన చేసి తన తండ్రి సేవలను స్మరించుకున్నారు. ముఖ్య అతిథులుగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీం ఖాన్, సీనియర్ సిటిజన్స్ అధికార ప్రతినిధి




మారుపాక ప్రమోద్, విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొల్లారం శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని పనకంటి కిషన్‌రావు ప్రజాసేవను కొనియాడారు. అవిభక్త కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్‌గా, మంథని పంచాయతీ సమితి నాలుగు పర్యాయాలు అధ్యక్షుడిగా పనిచేసిన పనకంటి కిషన్‌రావు రాజకీయాల్లో ఆదర్శవంతమైన నాయకుడిగా నిలిచారని వక్తలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కొండేల మారుతి మాట్లాడుతూ, పనకంటి కిషన్‌రావు స్మారకార్థంగా ప్రత్యేక విశిష్ట పురస్కారాన్ని ఏర్పాటు చేసి మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ వొడ్నాల శ్రీనివాస్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే మంథని వెజిటబుల్ మార్కెట్‌కు పనకంటి కిషన్‌రావు పేరు నామకరణం చేయాలని మున్సిపల్ పాలకవర్గాన్ని కోరారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పెద్దపల్లి టౌన్ కన్వీనర్‌గా

- కుక్క శ్రావణ్ కుమార్ నియామకం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 23:** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఏ ఐ ఎఫ్ బి పెద్దపల్లి పట్టణ కన్వీనర్‌గా కుక్క శ్రావణ్ కుమార్‌ను పార్టీ జిల్లా కమిటీ నియమించింది. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. నూతన టౌన్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కుక్క శ్రావణ్ కుమార్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను పట్టణంలోని ప్రతి ఇంటికి చేరవేయడంతో పాటు అన్ని వార్డుల్లో పార్టీ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని జిల్లా కమిటీ సూచించింది. అదేవిధంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించింది. కుక్క శ్రావణ్ కుమార్ నాయకత్వంలో పెద్దపల్లి పట్టణంలో పార్టీ



మరింత విస్తరించి, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి టౌన్ కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లిలో బహుజన రాజ్యం స్థాపనే తమ లక్ష్యమని, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజలతో కలిసి పోరాడతానని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు ..

● రోగులకు పండ్లు పంపిణీ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 23 :**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు గురువారం ముందస్తుగా ఘనంగా వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు రాష్ట్రాన్ని పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జూలై 24న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నీట్ పరీక్ష వ్యవహారంపై విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా నిర్వహించే ధర్నాలో పాల్గొనేందుకు పెద్దపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థి విభాగం, యువత పెద్ద ఎత్తున తరలివెళ్తున్నారని తెలిపారు. ఈ కారణంగానే ఒక రోజు ముందుగానే కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిరసనలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ, గ్రూప్–1 నియామకాల అంశం, నీట్ పీజీ కౌన్సెలింగ్ ప్రక్రియపై కూడా ఆయన ప్రభుత్వాల తీరును తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, కంచి నాగరాజ్, ఇరుగురాల స్వామిదాస్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# సేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం - లయన్ రఫీ గౌహర్

● ఘనంగా లయన్స్ క్లబ్ 48వ ఇన్‌స్టాలేషన్,... బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం.
● ప్రముఖుల సమక్షంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఇన్‌స్టాలేషన్ వేడుక.

**ఆర్మూర్ టౌన్, జూలై 23,(మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం 48వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం మామిడిపల్లిలోని రెడ్డి సంఘం భవన్‌లో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని బాధ్యతల్లోకి తీసుకువచ్చారు. నూతన అధ్యక్షుడిగా లయన్ రఫీ గౌహర్, కార్యదర్శిగా అంబాల తిరుపతి, కోశాధికారిగా సుధీర్ బాబుతో పాటు వివిధ హోదాల్లో ఎన్నికైన సభ్యులకు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ బసవేశ్వరరావు హాజరుకాగా, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా లయన్ ఎస్.ఎస్. శ్యాంకుమార్ వ్యవహరించారు. అలాగే ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నరసింహరాజు, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ పద్మావతి, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్లు లయన్ వీరేశం, లయన్ పెంటయ్య పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్, హైదరాబాద్, బాల్కొండ, నిర్మల్, కమ్మర్‌పల్లి తదితర ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాల నుంచి లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లయన్ రఫీ గౌహర్ మాట్లాడుతూ, తనపై సభ్యులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సభ్యులందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి తమ వంతు సేవ అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, సీనియర్ లయన్స్ సభ్యులు, ముఖ్యంగా ఆర్మూర్ నవనాథపురం లయన్స్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# అక్రమాలను అరెస్టులతో దాచలేరు..విద్యార్థుల వైపు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది - ఎమ్మెల్యే జారే

**దమ్మపేట,ప్రజావాణి న్యూస్, జూలై 23:**దమ్మపేట మండల కేంద్రం వద్ద ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయమైన శాంతి యుత ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ప్రదర్శించిన అమానుష వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో (NEET సహా) వరుసగా చోటుచేసుకుంటున్న ప్రశ్నాపత్రాల లీకేజీలతో కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర విరుద్ధమని ఆయన మండిపడ్డారు. NEET అక్రమాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే రని,రాహుల్ గాంధీ ని, శ్రీమతి ప్రియాంక గాంధీ ని మరియు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ దమ్మపేట YSR విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. నిజాలను అరెస్టులతో దాచలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరియు ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ , స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్య ప్రసాద్ ,జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి , మహిళ బి బ్లాక్ అధ్యక్షులు సున్నం లక్ష్మి, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, రావు గంగాధర్,కేవీ సత్యనారాయణ,వాసం శ్రీను,సాయిల నరసింహారావు,రమేష్ నాయుడు,గోపి,,సర్పంచ్‌లు భూషణం,శ్రీనివాసరావు, వెంకటేశ్వర రావు,జానకిరాం,గురుమూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు,సోషల్ మీడియా కన్వీనర్లు, వార్డు సభ్యులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.







# ఘనంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

■ ప్రజా సంక్షేమం కోసం తండ్రి బాటలో నిరంతరం కృషి చేస్తున్న నాయకులు పి.బి.ఆర్.
■ పొతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్.
■ ప్రజాసేవలో పి.బి.ఆర్ మరిన్ని విజయాలు సాధించాలి.
■ కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్.
■ భగవంతుని దీవెనలతో పి.బి.ఆర్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలి.
■ ఉమ్మడి మండల మా జీ అధ్యక్షులు ఎజాస్ ఖాన్.

**కోటగిరి/ప్రజావాణి:-**పోచారం శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి అని పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్ కొనియాడారు. ప్రజా సేవలో పోచారం భాస్కర్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ ఆకాంక్షించారు. భగవంతుని దీవెనలతో పోచారం భాస్కర్ రెడ్డి కి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ఉమ్మడి మండల మాజీ అధ్యక్షులు ఎజాస్ ఖాన్ అల్లాకు వేడుకొన్నారు. గురువారం పోతంగల్ కోటగిరి మండల కేంద్రాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కటౌట్ల మధ్యన వేడుకగా కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంచిపెట్టి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం కోటగిరి మండల కేంద్రంలో భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. బాన్సువాడ నియోజకవర్గాన్ని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని. ఈ అభివృద్ధిని పోచారం భాస్కర్ రెడ్డి తన తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో పోచారం భాస్కర్ రెడ్డి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కోటగిరి మండల ప్రజలు,కార్యకర్తలు,సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకలలో మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు,వైస్ చైర్మన్ కులకర్ణి అనిల్, పోతంగల్ మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ సింధె షాజీ పాటిల్,పిఎసిఎస్ కోటగిరి,కొత్తపల్లి చైర్మన్లు కూచి సిద్దు, డా.సునీల్ కుమార్,తాజా మాజీ జెడ్పీటిసి శంకర్ పటేల్,తాజా మాజీ ఉమ్మడి మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ పత్తి లక్ష్మణ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నీరడి గంగాధర్,అబ్దుల్ హమీద్, మాజీ జిల్లా,మండలం కోఆప్షన్ సభ్యులు సిరాజుద్దీన్,ఇస్మాయిల్,మాజీ ఎంపీపీ గంధపు పవన్,సీనియర్ నాయకులు జుబేర్,గంధపు రాజు, పుప్పాల అభిషేక్,బాబుఖాన్,మన్సూర్,గులాం నబీ,చాకూరి గంగాధర్, ధనరాజ్, పులకంటి సాయిలు,గంధపు దత్తు, ఖాదర్,కోటగిరి, పోతంగల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







# అధికారుల విధులకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు:

● కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 23** ప్రభుత్వ అధికారులు విధుల నిర్వహణలో ఉండగా వారికి ఆటంకం కల్పించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్ ప్రభుత్వ అధికారిని విధుల నిర్వహణలో అడ్డుకోవడంతో పాటు అసభ్యకర పదజాలంతో దూషించి, బెదిరింపులకు పాల్పడినట్లు సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్ (ఎం.బి. ఇంట్రా), పెద్దపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం––2018లోని సెక్షన్ 37(1)(ii), 37(1)(iii) ప్రకారం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఫిర్యాదును ప్రాథమికంగా పరిశీలించగా, అందులో పేర్కొన్న ఆరోపణలు చట్టంలోని సంబంధిత నిబంధనల పరిధిలోకి వస్తున్నట్లు గుర్తించామని, అందువల్ల సంబంధిత సర్పంచ్‌కు కారణం చెప్పాలని కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు. షోకాజ్ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజులలోపు లిఖితపూర్వకంగా సంజాయిషీ సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా వివరణ అందించని పక్షంలో అందుబాటులో ఉన్న రికార్డులు, సాక్ష్యాధారాల ఆధారంగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన విధులను నిర్వర్తిస్తారని, వారి విధులకు ఆటంకం కల్పించడం, బెదిరించడం లేదా అనుచితంగా ప్రవర్తించడం చట్టరీత్యా తీవ్రమైన విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర గౌరవం, సమన్వయంతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆయన సూచించారు.

# BLO మరియు BLA లతో కలిసి పక్రియను పరిశీలించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్...



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** రాష్ట్రంలో చేపడుతున్న సర్ పక్రియ కార్యక్రమం లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చేగుంట BLO మరియు BLA లతో కలిసి పక్రియను పరిశీలించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చేగుంట పట్టణ పరిధిలో వివిధ పారిశ్రామ కంపెనీలు ఉన్నందున దాదాపు వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానికంగా సుమారు 5600 ఓట్లు ఉన్నందున మిగిలిన బయటి ఓటర్ల సుమారు 600 ఓట్లు పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి ఓటర్ కి తమ సర్ ఫారం ను అందించే కార్యక్రమన్నీ blo మరియు bla లు కలిసి చురుగ పని చేస్తున్నారు. ముఖ్య గమనిక సమయం తక్కువ ఉన్నందున ప్రతి ఓటరు తన ఓట్ హక్కు పొందేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ం

# జలసిరిని ఉద్యమంలా చేయండి

● ప్రతి గ్రామంలో వర్షపు నీరు ఒడిసిపట్టండి.
● నీటి సంరక్షణతోనే భూగర్భ జలాల పెరుగుదల.
● రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** అమెరికాలో పర్యటిస్తున్నప్పటికీ తెలంగాణ రైతుల సంక్షేమమే తన తొలి ప్రాధాన్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ క్రమంలో ములుగు జిల్లా రైతులతో ఆమె ఫోన్ లో మాట్లాడి సాగు పరిస్థితులపై ఆరా తీశారు. వర్షాలు, చెరువుల్లో నీటి మట్టం, విత్తనాల విత్తకం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు పలు సూచనలు చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. వర్షాభావంపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయి అని మంత్రి సీతక్క ధైర్యం చెప్పారు. అదే సమయంలో జలసిరి కార్యక్రమాన్ని ఉద్యమంలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి సంరక్షణతోనే భూగర్భ జలాల పెరుగుదల సాధ్యమవుతుందని అన్నారు. ఎక్కడ ఉన్నా రైతు సంక్షేమే నాకు ముఖ్యం అని మంత్రి సీతక్క పునరుద్ఘాటించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ధర్నా రాస్తారోకో

● అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం
● భాజపా కు వ్యతిరేకంగా నినాదాలు





**వీర్నపల్లి జూలై 23 ప్రజావాణి:** నీట్ (NEET) పేపర్ లీకేజీపై పోరాడుతున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోజు ప్రధాన రహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ లీకేజీ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నభారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు ఇట్టి ధర్నా రాస్తారోకో కార్యక్రమంలో లకావత్ రాములు నాయక్, చంద్రమౌళి,భూత శ్రీనివాస్,పాటి దినకర్, బొంగు తిరుపతి,భూక్య మదన్,భూక్య సంతోష్ నాయక్,నందగిరి శ్రీనివాస్,భుజంగుల రాజేష్,సామల్ల సతీష్,జోగుల కాంతయ్య,ప్యాట్ల మల్లయ్య,దయ్యాలా ఆంజనేయులు,లెంకల రాజు, బానోత్ సంగు, లెంకల లక్ష్మన్,నక్క శ్రీనివాస్,రవీందర్,పర్మాల మల్లేశం,సంతోష్ నాయక్,లింగమూర్తి,మహేందర్,సంజీవ్ దేశరాజు కుమార్, జంగం మహేందర్ జలంధర్ ఉన్నారు

# ముదిగుంట పాఠశాలలో 'షీ టీమ్' అవగాహన సదస్సు

- విద్యార్థినుల రక్షణే ధ్యేయం
- అత్యవసర సమయాల్లో షీ టీమ్ నంబర్లను సంప్రదించాలి



**జైపూర్,జూలై23, ప్రజావాణి:** మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్.ఐ. ఉషారాణి గారి ఆదేశాల మేరకు జైపూర్ మండలంలోని ముదిగుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థినుల భద్రత, రక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా షీ టీమ్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు, విద్యార్థినుల రక్షణే ధ్యేయంగా షీ టీమ్స్ పనిచేస్తున్నాయని వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, ఆకతాయిలు ఇబ్బంది పెట్టినా భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సమస్యల్లో ఉన్నప్పుడు ఎప్పుడూ అందుబాటులో ఉండే డయల్ 100లి ను గానీ, లేదా రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ లి6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ లిలి8712659385లి ను సంప్రదించాలని సూచించారు. ఈ నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీర్పేట హరిత హారం లో మొక్కలు నాటిన ఎమ్ ఎల్ ఏ బండారి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్‌లోని తిరుమల నగర్ లో హరిత హారం కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న హరిత హారం కార్యక్రమంలో భాగంగా తిరుమల నగర్, మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత హారం కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ కాలనీ అధ్యక్షుడు మల్లేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన హెచ్‌ఎం రామస్వామి గౌడ్, సర్పంచ్ బాల పోచయ్య



**ప్రజావాణి,నంగునూరు, జూలై 23:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామస్వామి గౌడ్, గ్రామ సర్పంచ్ బాల పోచయ్య పేర్కొన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పచ్చదనంతో నింపేందుకు అందరూ సహకరించాలని కోరారు. మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, స్వచ్ఛమైన వాతావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు.అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వంట నిర్వహణ తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు రచ్చ సిద్దు, గోనెపల్లి శివప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మేకల మృతి.. బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం

- మిట్టపల్లి గ్రామంలో బాధితులను పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి





**ప్రజావాణి,సిద్దిపేట, జూలై 23:**సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో కుక్కల దాడిలో 40కు పైగా మేకలు మృతి చెందడంతో తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసిన బాధిత కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.20 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.మిట్టపల్లి గ్రామానికి చెందిన గాంతి శ్రీను కుటుంబానికి చెందిన మేకలపై ఇటీవల కుక్కలు దాడి చేయడంతో 40కు పైగా మేకలు మృతి చెందాయి. ఈ ఘటన విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మేకల మృతితో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఇలాంటి క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమనంగా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసి, ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం ఈ ఘటనపై సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి, బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం" వత్సవాయి మండలం పోలంపల్లిలో ఉచిత వైద్య శిబిరం - 514 మందికి వైద్య సేవలు





**పోలంపల్లి జూలై 23 మన ప్రజావాణి** జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 514 మందికి వైద్య సేవలు అందించారు.గ్రామస్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండి తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించారు. వైద్యులు రోగుల సమస్యలను తెలుసుకుని రక్తపోటు, రక్త పరీక్షలు, చక్కెర పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.కంటి వైద్య నిపుణులు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరీక్షించి, కంటిలోపాలను గుర్తించారు. అవసరమైన వారికి కళ్ళజోళ్లు సిఫారసు చేయగా, శుక్లాలు మరియు పొరలు గుర్తించిన వారికి త్వరలో విజయవాడలోని శంకర నేత్రాలయం ద్వారా ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు.శిబిరంలో మొత్తం 361 మందికి కంటి వైద్య సేవలు అందించగా, వీరిలో 201 మందికి కళ్ళజోళ్లు అవసరమని గుర్తించారు. శుక్లాలు ఉన్నవారు 64 మంది, పొరలు ఉన్నవారు 12 మంది కలిపి మొత్తం 76 మందిని గుర్తించారు. జనరల్ వైద్య సేవలు పొందినవారు 153 మంది. షుగర్, రక్త పరీక్షలు 364 మందికి, హిమోగ్లోబిన్ పరీక్షలు 368 మందికి నిర్వహించారు. అవసరమైన వారందరికీ మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, వేగినేటి గోపాలకృష్ణమూర్తి, నలమోలు శివరాం ప్రసాద్, సుంకర సాయి సుధాకర్, పోలంపల్లి సొసైటీ అధ్యక్షులు మన్నే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు మన్నె భాస్కర్, కిలారు సూర్యనారాయణ, పెంటల శ్రీనివాసరావు, మండేపూడి చంద్రశేఖర్, తమ్మినేని రమేష్, వంకాయలపాటి బ్రహ్మం, వంకాయలపాటి శ్రీను, లింగయ్య, సామినేని రామారావు, కంభంపాటి పుల్లారావు, కంభంపాటి రమేష్, దేవిశెట్టి రవి, దారెల్లి చిరంజీవి, కంచర్ల కొండయ్య, పెంటాల నరేష్, దబ్బాకుపల్లి సొసైటీ అధ్యక్షులు పెంటేల శ్రీను, ఆవుల రామారావు, స్వామినేని నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు తదితరులతో పాటు జయప్రద ఫౌండేషన్ వాలంటీర్లు, ఎమ్మెల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, వీఓఏలు కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించారు.

# సీపీఎస్ రద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- 55 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి:
- వంగ మహేందర్ రెడ్డి, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి



**ప్రజావాణి,నారాయణరావుపేట, జూలై 23:**ఉపాధ్యాయులు, ఉద్యోగుల ప్రధాన డిమాండ్లైన సీపీఎస్ రద్దు, 55 శాతం ఫిట్‌మెంట్‌తో కొత్త పీఆర్సీ ప్రకటనపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్, గుర్రాలగొంది, లక్ష్మీదేవిపల్లి, గోపులాపూర్, ఏదుల్లవాడ తదితర పాఠశాలల్లో నిర్వహించిన పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీఆర్టీయూటీఎస్ నారాయణరావు పేట మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొమ్మూరి పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పీఆర్సీని ప్రభుత్వం ఆలస్యం చేయడం సమంజసం కాదన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల వినియోగంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి, ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానం(ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ-2003 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పీఆర్టీయూటీఎస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం పీఆర్టీయూటీఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించిందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పన్యాల శ్రీనివాస రెడ్డి, నీరడి లక్ష్మీనారాయణ, ఎం.డి.నజీమ్ బాబా, మల్లారెడ్డి, శ్రీనివాస రెడ్డి, బాలకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఉద్యోగ,ఉపాధ్యాయుల పెన్షన్, వేతనాలు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకు రావడానికి అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పీఆర్టీయూటీఎస్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పంటల వైవిధ్యీకరణే రైతుకు రక్షణ కవచం

- నీటి సంరక్షణకు గ్రామస్థాయిలో కార్యాచరణ ప్రారంభం






**ప్రజావాణి,నంగునూరు, జూలై 23:**మారుతున్న వాతావరణ పరిస్థితులు, అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణ వైపు అడుగులు వేయాలని, ప్రతి నీటి చుక్కను సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించాలని అధికారులు పిలుపునిచ్చారు. నంగునూరు మండలంలోని ముండ్రాయి, కొనాయిపల్లి గ్రామపంచాయతీలలో గురువారం సర్పంచులు చామంతి, మానస అధ్యక్షతన పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ, వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు.గ్రామసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) లక్ష్మప్ప, మండల వ్యవసాయాధికారి గీత, గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్) సహాయ ఇంజనీర్ సౌమ్య, ఐకేపీ ఏపీఎం వడ్లకొండ శ్రీనివాస్ రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మప్ప మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయ రంగంపై స్పష్టంగా కనిపిస్తున్నందున రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను కూడా ఎంచుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ప్రమాదాలను తగ్గించేందుకు పంటల వైవిధ్యీకరణ కీలకమని, మార్కెట్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.మండల వ్యవసాయాధికారి గీత మాట్లాడుతూ వరి, మొక్కజొన్న వంటి సాంప్రదాయ పంటలతో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఆదాయ వనరులను పెంచే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు లాభదాయకమైన వ్యవసాయం చేయగలరని వివరించారు. ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున తక్కువ వ్యవధిలో పండే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సౌమ్య మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం అత్యంత అవసరమని చెప్పారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, వాగుల పునరుద్ధరణతో పాటు ప్రతి ఇంటి వద్ద, ప్రభుత్వ భవనాల వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయి పెంపునకు రీచార్జ్ నిర్మాణాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఐకేపీ ఏపీఎం వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా సంఘాలు, గ్రామస్థులు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెరిగితే శాశ్వత ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.అనంతరం మండలంలో చేపట్టనున్న రీచార్జ్ వెల్స్, రీచార్జ్ పిట్స్ నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు (మార్కౌట్) కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వర్షపు నీరు ఎక్కువగా చేరే ప్రాంతాలు, ప్రభుత్వ స్థలాలు, ప్రజా వినియోగ ప్రాంతాలను పరిశీలించి అనువైన స్థలాలను అధికారులు గుర్తించారు. ఈ నిర్మాణాలు పూర్తయితే వర్షపు నీరు నేరుగా భూగర్భంలోకి చేరి నీటి మట్టం పెరగడంతో పాటు భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.గ్రామసభల్లో రైతులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర వైఖరినీ నిరసిస్తూ వేములపల్లిలో కాంగ్రెస్ నిరసన ధర్నా.. ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

- ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**ప్రజావాణి వేములపల్లి జూలై 23**వేములపల్లి మండల కేంద్రంలో సమీప బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారుటీపీసీసీ పిలుపు మేరకు, మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆదేశాల మేరకు వేములపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నార్కెట్‌పల్లి--అద్దంకి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేసి, నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధ చేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పాల్గొని ఆయన మాట్లాడుతూప్రతిపక్ష నాయకులను కర్కశంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమానించడమే. నీట్ పరీక్ష పత్రాల లీకేజీతో దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు పై దెబ్బతింది. ఈ అక్రమాలపై ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. దేశంలో అరాచక పాలన కొనసాగుతోంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ,వెంటనే తన పదవికి రాజీనామా చేయాలిఅని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం తో పై ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పుట్టల కురుపయ్య, రేగటి రవీందర్ రెడ్డి, రావు ఎల్లారెడ్డి, చలబట్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లె వెంకన్న, సర్పంచులు జెర్రిపోతుల సురేందర్ , పిల్లల సందీప్, దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి శ్రీను, పెద్దమాం చంటి, వల్లపట్ల ప్రవీణ్, దైదగిరి, మాతంగి చంటి, యాదగిరి, గురువయ్య, సతీష్ రెడ్డి, హాజీ, నాగేష్, నరసింహ, కృష్ణ, మైముద్, రామ్ రెడ్డి, సోహెల్ , శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్ఎఫ్

- స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- జీవో నెం. 7, 8, 9లను రద్దు చేసి పాత విధానంలోనే ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలి.
- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసే విద్యకు బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలి
- విద్యాశాఖకు వెంటనే పూర్తి స్థాయి మంత్రిని నియమించాలి.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్.







**రాజన్న సిరిసిల్ల జూలై 23:**ప్రజావాణి విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏ ఐ ఎస్ ఎఫ్ ) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా ఏ ఓ రాంరెడ్డి గారికి పలు విద్యా సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు నెలల తరబడి విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 7, 8, 9 కారణంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్,ఫెలోషిప్‌లకు దూరమవుతున్నారని ఆరోపించారు. ఈ జీవోలను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే ప్రతి అర్హ విద్యార్థికి ఎలాంటి ఆంక్షలు లేకుండా స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు అనేక చోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయని, పైకప్పులు ఊడిపోవడం, గోడలు పగిలిపోవడం, వర్షం వస్తే తరగతి గదుల్లోకి నీరు రావడం, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, విద్యుత్, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను అత్యవసరంగా మరమ్మతులు చేసి అవసరమైన కొత్త భవనాలు నిర్మించి, అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాణ్యమైన విద్య అందించాలంటే శాశ్వత నియామకాలు చేపట్టడం అత్యవసరమని అన్నారు. విద్యను అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, వైద్య సేవలు, భద్రత, పరిశుభ్రతతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఫీజు నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేసి, విద్యా హక్కు చట్టం--2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మద్యం శాఖకు మంత్రులు ఉన్నారు కానీ విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం అత్యంత బాధాకరం. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. తక్షణమే పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి" అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బఱ్రెంకల శ్రీహారిక, ఉపాధ్యక్షురాలు బోధసి ప్రవళిక నాయకులు ఆంజనేయులు,ఎండీ ముదసర్ షరీఫ్, రెహాన్, ఆయన్, వైభవ్, మనీష్, గౌతమి, మౌనిక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జులై 31 లోపు రేషన్ కార్డు వివరాల ధృవీకరణ తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** జాతీయ ఆహార భద్రతా చట్టం మరియు రాష్ట్ర ఆహార భద్రతా కార్డుల కింద నమోదైన లబ్ధిదారులందరికీ వివరాల ఎలక్ట్రానిక్ ధృవీకరణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.రేషన్ కార్డులో పేరు నమోదైన ప్రతి ఒక్కరూ తమ ఆధార్ వేలిముద్ర ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది.లబ్ధిదారులు తమ సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. దీనికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.రేషన్ దుకాణానికి వెళ్లేటప్పుడు అసలు రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలి. కార్డులో ఉన్న ప్రతి కుటుంబ సభ్యుడు ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ యంత్రంపై వ్యక్తిగతంగా వేలిముద్ర వేయాలి.నిర్దేశిత గడువు 31.07.2026 లోపు ధృవీకరణ పూర్తి చేయని వారి యూనిట్ తొలగించబడుతుంది.ఆ వ్యక్తికి రాయితీ సరకుల సరఫరా కూడా ప్రతి నెల అందజేసే ఉచిత మరియు రాయితీ రేషన్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, గడువు ముగిసేలోపు వెంటనే రేషన్ దుకాణాన్ని సందర్శించి వివరాల ధృవీకరణ పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం లబ్ధిదారులందరికీ విజ్ఞప్తి చేసింది.

# స్వాల్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు



**ఇల్లంతకుంట, జూలై 23:ప్రజావాణి :**స్వాల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పొత్తూరులోని శేషాద్రి గార్డెన్‌లో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సంరక్షణ, కలుపు నివారణ, పోషక నిర్వహణపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా హర్మెటరీ కలుపు మందు, వరి పంటలో మొగి పురుగు నివారణకు ఉపయోగపడే కన్వె మందును రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్పత్తుల వినియోగ విధానం, మోతాదు, ప్రయోజనాలను వ్యవసాయ నిపుణులు రైతులకు వివరించారు.కార్యక్రమంలో స్వాల్ అఖిల భారత వ్యాపార విభాగం అధిపతి జగదీష్, దక్షిణ మండల వ్యాపార విభాగం అధిపతి సంగమేశ్వర్, ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, కరీంనగర్ మేనేజర్ గణేష్, డీలర్లు, వ్యవసాయ నిపుణులు, రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి డిమాండ్ల సాధన కోసం 27నఛలో పార్లమెంట్

- జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- చలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట జులై 23 (ప్రజావాణి)**కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తెలిపారు. గురువారం కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయ ఆవరణలో ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు ఎలక్ట్రానిక్ మీడియా డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్ సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయనికొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదనిఅందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు హత్యలు అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా నుంచి జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అదేవిధంగా ఢిల్లీ యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు జిల్లా ఉపాధ్యక్షులు లక్కం సురేష్ కొమ్ము గణేష్ జిల్లా సహాయ కార్యదర్శులు అతికం రాజశేఖర్ గుండి కిరణ్ నాయకులు దీక్షిత్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి పై కేంద్ర ప్రభుత్వం పై నిరసన



**రేగొండ మండలం రిపోర్టర్ జులై 23 (ప్రజావాణి):-**ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి పై కేంద్ర ప్రభుత్వం పై నిరసన కార్యక్రమం చేపట్టిన ఉమ్మడి మండల కాంగ్రెస్ నేతలు......భూపాలపల్లి నియోజకవర్గ MLA గండ్ర సత్యనారాయణ రావు.. DCC అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆదేశాల మేరకు రాస్తారోకో నిర్వహించారు. ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు..ఇప్పకాయల నరసయ్య మాట్లాడుతూ......ఢిల్లీలోని జంతర్ మంతర్లో చీజుజు పేపర్ లీకేజీ పై విద్యార్థినీ విద్యార్థులు శాంతియుత నిరసన తెలియజేస్తుంటే బీజేపీ మోడీ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల పైన విచక్షణారహితంగా పైశాచికంగా పోలీసులతో లాటి చార్జీ చేపించిన సమయంలో కొందరు విద్యార్థులు తీవ్రంగా గాయపడి ,కొందరు చనిపోగా, కొందరు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తరుణంలో.. చలించిపోయిన భావితరాలకు ఈ దేశానికి ప్రధానమంత్రిగా రెండుసార్లు అవకాశం వచ్చిన వదులుకొని త్యాగం చేసిన మహనీయుడు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులపై లాఠీచార్జి చేసి కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం దేశంలో మత పిచ్చితో రాక్షస ఆనందం పైశాచిక ఆనందం అవలంబిస్తున్నటువంటి ఈ బీజేపీ ప్రభుత్వానికి నిరసనగా మోడీ ఇంటి ముందట విద్యార్థుల పైన లాఠీచార్జి చేసినందుకుగాను విద్యార్థుల న్యాయమైన కోరికలను తీర్చేడం కోసం శాంతియుత నిరసన చేస్తుంటే మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీని మా ప్రియతమ నాయకురాలు ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ ఎంపీలను పోలీసుల చేత బలవంతంగా అరెస్టు చేసి గాయపరిచిన ఈ మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఈ మతతత్వ బిజెపి ప్రభుత్వాన్ని విద్యార్థులు మేధావులు దేశంలోని అన్ని అనగారిన వర్గాలు విద్యావేత్తలు ఇట్టి దుఃచర్యలను ఖండించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. రేగొండ... గోరి కొత్తపల్లి మండల గ్రామ కమిటీ అధ్యక్షులు,దీూా లు,సర్పంచులు, ఉప సర్పంచులు ,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు అన్ని విభాగాల మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, జిల్లా మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

- బెజ్జంకిలో నల్ల బ్యాడ్జిలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన-ర్యాలీ



**బెజ్జంకి,జూలై 23 (ప్రజావాణి):**నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారాన్ని ఖండిస్తూ, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టిన ఈ ర్యాలీకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌ను ఖండించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా వెళ్లిన ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్యలని విమర్శించారు. నీట్ లీక్ కారణంగా అనేక మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే,ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థులకు వెంటనే న్యాయం చేయకపోతే, రాహుల్ గాంధీ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువెరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అక్కర్వేణి పోచయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, సర్పంచ్‌లు పులి రమేష్,గండికోట సురేష్,జెట్టి రమేష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్, మండల యూత్ అధ్యక్షుడు సందీప్, జెల్ల ప్రభాకర్, రావుల నర్సయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో బి ఎమ్ ఎస్ జెండా ఆవిష్కరణ

- పాల్గొన్న మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ప్రభాకర్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఈ రోజు భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, బిఎమ్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద, ఏ రాజకీయ అనుబంధం లేని స్వతంత్ర కార్మిక రంగంగా భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మికుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందని కొనియాడారు.దేశహితమే పరమావధి: దేశహితం కోసం పని చేస్తాం -- పనికి తగిన ప్రతిఫలం పొందుతాం అనే నినాదంతో బిఎమ్ఎస్ కార్మికులలో దేశభక్తిని, బాధ్యతారాహిత్యం లేని హక్కుల పోరాటాన్ని పెంపొందించిందని తెలిపారు.అసంఘటిత రంగానికి అండ సంఘటిత, అసంఘటిత రంగాల్లోని లక్షలాది మంది కార్మికులకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి బిఎమ్ఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో బిఎమ్ఎస్ స్థానిక నాయకులు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతగాని గోపాల్ గౌడ్,ఉపాధ్యక్షుడు దాదాగిరి,హరిప్రసాద్,యు శ్రీనివాస్,కే అనురాధ,బి వాసుదేవులు,బి కొమరయ్య,కే రామ్,కే శంకర్ చరంద్రమౌళి,బాలరాజ్ గౌడ్, లక్ష్మి,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, మీర్పేట్ డివిజన్ అధ్యక్షుడు రాంప్రదీప్, మల్లాపూర్ బిజెపి నాయకులు జిల్లా కౌన్సిల్ నెంబర్ గంగిశెట్టి రవీంద్ర సాగర్, కార్మిక సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పోలీసు ఆపరేషన్

- డ్రగ్స్ అమ్మితే జైలే - పోలీసుల వార్నింగ్.
- గుట్కా, గంజాయి దందాకు చెక్.
- చల్వాయిలో పోలీసుల సడన్ రైడ్.
- పస్రా ఎస్సై తాజుద్దీన్.

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజావాణి):-**ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చల్వాయి గ్రామంలోని పలు కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. యువత ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా తదితర నిషేధిత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు.దుకాణదారులకు ఎస్సై తాజుద్దీన్ అవగాహన కల్పిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా వంటి వస్తువులను విక్రయించవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే గ్రామ ప్రజలు, యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మహాజనసోషలిస్ట్ పార్టీఎంఎస్పీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

- స్టేట్ కోఆర్డినేటర్లు రామంచ భరత్ ముక్కెర సంపత్ కుమార్



**జమ్మికుంట జులై 23 (ప్రజావాణి)**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నియమించిన మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామిని లక్ష డప్పులు వేల గొంతులుస్టేట్ కోఆర్డినేటర్లు రామంచ భరత్ ముక్కెర సంపత్ కుమార్ లు సికింద్రాబాద్ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎస్పి బలోపేతం కోసం మరింత శ్రమపడి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు

# మీర్ పేట ఎచ్ బి కాలనిలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

- పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి అంజయ్య





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** పోచమ్మ ముత్యాలమ్మ దేవాలయంలో వారాహి దేవి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్నారు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్లురి అంజయ్య మీర్పేట్ హెచ్బి కాలనీ ఉప్పల్ నియోజకవర్గం, మీర్పేట్ హెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో గల శ్రీ పోచమ్మ ముత్యాలమ్మ దేవస్థానంలో గురువారం నాడు శ్రీ వారాహి దేవి నవరాత్రి మహోత్సవాల నాల్గవ వార్షికోత్సవం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హెచ్బి కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం తో పాటు అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారుఅనంతరం తిరుమలనగర్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో గొల్లురి అంజయ్య పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తిరుమలనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజిరెడ్డి....




**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** పదేళ్ల పాలనలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి నేడు ప్రతిపక్షంలో ఉన్నా,ప్రజల గొంతుకగా తెలంగాణ హక్కుల కోసం నిత్యం పోరాడుతున్న మన రామన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి). పదేళ్ల పాలనలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి నేడు ప్రతిపక్షంలో ఉన్నా,ప్రజల గొంతుకగా తెలంగాణ హక్కుల కోసం నిత్యం పోరాడుతున్న మన రామన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి).

# నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా కుప్పకూలింది సీపీ గౌస్ ఆలం వైఫల్యంపై

- విరుచుకుపడ్డాఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట జులై 23 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లాలో వరుసగా జరుగుతున్న హత్యలు దోపిడీలుచోరీలు ప్రజలను తీవ్ర భయాందోళన కు గురిచేస్తున్నాయని జిల్లా పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్.రెడ్డి తీవ్రస్థాయి లో మండిపడ్డారు ఇటీవల కరీంనగర్ భగత్‌నగర్‌లో దుండగులు కుటుంబ సభ్యులను ఆయుధాలతో బెదిరించి, తాళ్లతో బంధించి 72 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.21 లక్షల నగదుతో పాటు రెండు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లను దోచుకెళ్లడం అంతకుముందు పీఎంజే జ్యువెలరీ దోపిడీ హుజూరాబాద్‌లో మామిండ్లవాడ మహిళ హత్య, మెడికల్ షాప్ ఎదుట బైక్ చోరీ నిర్వాణ హోటల్ అన్నపూర్ణ థియేటర్ పరిసరాల్లో వరుస దొంగతనాలు అలుగునూరు వద్ద అడ్వకేట్‌పై హత్యాయత్నం వంటి ఘటనలు పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారుకరీంనగర్ సీపీ గౌస్ ఆలం మీరు నేరాలను అరికట్టడానికా లేక ఘటనలు జరిగిన తర్వాత మీడియా సమావేశాలు పెట్టడానికా అంటూ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుసంచలన కేసుల్లో ఇప్పటికీ ప్రధాన నిందితులను అరెస్ట్ చేయలేకపోవడం అసలు నేరస్తులను పట్టుకునే బదులు కేసులను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరస్తులకు భయం లేకుండా పోయిందనిరాజకీయ ఒత్తిళ్లతో పోలీస్ వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారుహుజూరాబాద్ ప్రజల ప్రాణాలు ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పెండింగ్ కేసులను వెంటనే ఛేదించాలని నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారులేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ప్రతి నేరానికి ప్రభుత్వం పోలీసు శాఖే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు

# స్వర్ణగిరిలో ఘనంగా పూరీ జగన్నాథుని రథయాత్ర....

- హరే కృష్ణ నామస్మరణతో మారుమ్రోగిన మానేపల్లి హిల్స్.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ఊజులై 24**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్ర మైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణ ప్రాంగణంలో గురువారం రోజు పూరి జగన్నాథ రథయాత్రను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఒడిశా రాష్ట్రం పూరీలో జరిగే రథయాత్రను తలపించేలా స్వర్ణగిరి దేవస్థానంలో రాష్ట్ర , జిల్లా , మండల , గ్రామీణ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పాల్గొని పూరి జగన్నాథ స్వామి , బలభద్రుడు , సుభద్ర దేవిల ఉత్సవ విగ్రహాలను ఆలయ నిర్వహకులు అష్టలక్ష్మి మండపం నుండి మేళ తాళాల , మంగళ వాయిద్యాల నడుమ వారి స్వహస్తాలతో స్వయంగా తీసుకువచ్చిన స్వామివారి పాదాల వద్ద ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అధిష్టింపజేశారు. అనంతరం సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించి పూరీలో రథయాత్రను చూడలేని భక్తుల కోసం భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ ప్రధాన పూజారి పరమహంస ప్రభుజీ ఆధ్వర్యంలో స్వర్ణగిరి దేవస్థానం నిర్వాహకుల నేతృత్వంలో ఈ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ గుణాలు , జయ జయ ద్వానాలు , హరే కృష్ణ నామ స్మరణలు , భజనలతో , మహిళల కోలాటాలతో స్వర్ణగిరి మానేపల్లి హిల్స్ ప్రాంగణం హరే కృష్ణ సంకీర్తనలతో మారు మోగాయి. భక్తులు ప్రజలు ఈ పవిత్ర రథోత్సవంలో పాల్గొని జగన్నాథ స్వామి రధాన్ని లాగారు. భక్తులు స్వామివారిని దర్శించు కొని ఆనంద పరవశు లైనారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి తన్మయం చేద్దాం. ఈ రథయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ బందోబస్తు తోపాటు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గిరి దేవస్థాన నిర్వాహకులు , జగన్నాథ స్వామి రథయాత్ర కమిటీ సభ్యులు , ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంట కుప్పలు... మంచినీటి బోరు మధ్యలో ఇప్పుడు స్మశాన వాటిక

- దుర్వాసన అసౌకర్యంతో ఇబ్బందులు పడుతున్న నేలకొండపల్లి 14వ వార్డు ప్రజలు...?
- గత సంవత్సరం నర నుండి ఇదే తంతు అంటున్న స్థానికులు...!
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ ఎన్ఎస్పి అధికారులు...?





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 23 :**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా 14వ వార్డులోని ఎన్ ఎస్ పి కాలువ కట్టమీద పెంట కుప్పలు మరియు మంచినీటి బోర్ వద్ద అసౌకర్యంగా ఉన్నప్పటికీ పలుమార్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులు ఇచ్చి మొరపెట్టుకున్నపట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా సంవత్సరం నుండి పంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోవడం తో కొందరు స్థానికులు మహిళలు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా ఇటీవల కొందరు బీసీ కాలనీ సమీపంలోని ఓ ప్రదేశాన్ని చూపించి స్మశాన వాటికకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో అందించినట్లు తెలిసింది. దుర్వాసన అసౌకర్యంగా ఉండటంతో స్థానికులు మండల అధికారులకు దరఖాస్తులు వినతి పత్రాలు అందించిన నేపథ్యంలో అప్పుడప్పుడు డోజర్ సిబ్బంది వచ్చి హడావుడి చేసి వెళ్తారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని మహిళలు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులకు సైతం ఇబ్బందికరంగా మారిందని పలువురు ప్రయాణికులు బహిరంగంగా వ్యాఖ్యానించడం విశేషం. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బోరింగ్ వద్ద కూడా స్థలాలను ఆక్రమించి పెంట మరియు ఇతర వ్యర్థాలను పోస్తున్నట్లు దీంతో దుర్వాసన వస్తున్నట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీలో సంబంధిత పంచాయతీ అధికారులు సిబ్బంది ఎన్ఎస్పి అధికారులు కూడా పెద్దగా పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చామా వెళ్ళామా అనే విధంగా మండల స్థాయి అధికారులు మొదలు ఎన్ఎస్పి అధికారులు సైతం అదేవిధంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. బీసీ కాలనీ వాసులకు ఇబ్బందిగా మారిన పెంటదిబ్బలను తొలగించి స్మశాన వాటిక ప్రతిపాదనను విరమించుకోవాలని పలువురు స్థానికులు జిల్లా పంచాయతీ అధికారులను కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

అధికారుల వివరణల తో... సమగ్ర వివరాలతో రేపటి కథనం...2లో...!

# జమ్మికుంట నుండిబొంతుపల్లి గద్దపాక వరకు గ్రామంలో బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్

- గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ విధానంవొడితల ప్రణవ్
- రవాణా వ్యవస్థ ద్వారా గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతున్నాం
- రైతులకు ఉపయోగపడే కల్వర్టు ప్రారంభం
- ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్,గ్రామస్థులు
- బస్ సర్వీసును ఉపయోగించుకోండి





**జమ్మికుంట జులై 23 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామని,మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున జమ్మికుంట నుండి గద్దపాక వరకు నడిచే బస్ సర్వీసును బొంతుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రణవ్‌కు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, అనంతరం మహిళలతో కలిసి టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణించారు. మహాలక్ష్మీ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని మహిళలను అడగగా అందుతున్నాయని చాలా సంతోషంగా ఉన్నామని వారు తెలిపారు. అంతకుముందు ఇదే గ్రామంలో 8 లక్షల ఎస్డియఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు. ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల పై చిలుకు రైతులకు ఇది ఉపయోగపడుతుందని,ఈ విషయంపై హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేపించిన ప్రణవ్ కు గ్రామస్థులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని,ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామని,గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని దీన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సర్వీసు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల శాఖ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగాపూర్‌లో బాధితులను పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**ప్రజావాణి,చిన్నకోడూరు, జూలై 23:**సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ప్రమాదంలో గాయపడిన ముత్యం హరీష్ గౌడ్, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ఐరేని దేవి రెడ్డిని వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ముత్యం హరీష్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య చికిత్సకు తక్షణ సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఐరేని దేవి రెడ్డిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని సూచించి, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.





# జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- పి ఎచ్ సి డా విజయ్ చంద్ర విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం పై జిల్లా వైద్యాధికారి అసంతృప్తి
- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా జులై 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ జవహర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో వైద్యాధికారి డా. విజయ్ చంద్ర గత కొన్ని రోజులుగా విధులకు క్రమం తప్పకుండా హాజరు కాకపోవడం, ప్రజలకు అందించాల్సిన సేవల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం పట్ల డీఎంహెచ్‌ఓ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డా. విజయ్ చంద్ర వెంటనే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయానికి హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు .అనంతరం క్షయవ్యాధి మొబైల్ ఎక్స్-రే యూనిట్ పనితీరును పరిశీలించి, సేవలు ప్రజలకు అందుతున్నాయా అనే విషయాన్ని సమీక్షించారు. ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసి ఈ ఔషధి పోర్టల్లో నమోదైన ఔషధ నిల్వలు, పంపిణీ వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించడంతో పాటు, మాన్యువల్ స్టాక్ రిజిస్టర్లతో సరిపోల్చి ధృవీకరించారు. గడువు ముగియబోతున్న ఔషధాల కోసం



ప్రత్యేకంగా నియర్ ఎక్స్పైరీ డ్రగ్ కార్నర్ ఏర్పాటు చేసి, వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఫార్మసీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆరోగ్య సేవల్లో ప్రజల సంక్షేమమే అత్యున్నత ప్రాధాన్యం. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని గౌరవంగా, ఆప్యాయంగా ఆదరించి నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం అందరి కర్తవ్యం. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై ఎలాంటి ఆలోచన లేకుండా శాఖాపరమైన చర్యలు తీసుకుంటాము అని స్పష్టం



చేశారు. అలాగే అందరూ విధి సమయాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్ణీత యూనిఫామ్‌లో విధులకు హాజరుకావాలని, ఆసుపత్రి పరిశుభ్రతను కాపాడాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను కఠినంగా పరిగణించి అవసరమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ స్పష్టం చేశారు.

# మున్సిపల్ పరిధిలో30 వార్డుల కౌన్సిలర్స్ బీఎల్ఓలతో కలిసి ప్రతి ఓటరును మిస్ కాకుండా ఎస్ఐఆర్ నమోదు

- సమావేశం పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి

**జమ్మికుంట జూలై 23 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరుకు అవకాశం కల్పించేలా స్థానిక కౌన్సిలర్స్, బీఎల్ఓలు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్డీఓ సూచించారుఅనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మా మున్సిపల్ కమిషనర్



సమన్వయంతో జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డుల కౌన్సిలర్స్ బీఎల్ఓలతో కలిసి గ్రౌండ్ లెవెల్‌లో ప్రతి ఓటరును గుర్తించి ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతం



చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఎమ్మార్వో కౌన్సిలర్స్ సంబంధిత అధికారులు బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల నియంత్రణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలి

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్

**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, జూలై 23:**తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణ,దర్యాప్తు పురోగతి,సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా,ఐపీఎస్ జిల్లా సైబర్ క్రైమ్, సోషల్ మీడియా,ఐటీ సెల్ అధికారులతో కలిసి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,జిల్లా అధికారులతో మాట్లాడుతూ,జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ క్రైమ్ వ్యవహారాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ,అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు సత్వర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించాలని,ఈ,జీరో,ఫైర్ విధానాన్ని సమర్ధంగా అమలు చేయడంతో పాటు ప్రతి పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ వెర్టికల్ పనితీరును బలోపేతం చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ కేపీస్,ను నిరంతరం పర్యవేక్షిస్తూ,సైబర్ సపోర్ట్ బూరెవు ద్వారా లభించే దర్యాప్తు సహాయాన్ని పూర్తి స్థాయిలో





వినియోగించాలని సూచించారు.అలాగే,సీసీటీన్స్, మరియు ఇతర ఆన్‌లైన్ పోర్టల్స్‌లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని,నెలవారీ సమీక్షల ద్వారా పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించాలని, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక సైబర్ ఆపరేషన్లలో సమన్వయంతో పాల్గొనాలని ఆదేశించారు .సైబర్ నేరాల దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు పోలీసు అధికారులు,సిబ్బందికి నిరంతర శిక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు.మ్యూల్ బ్యాంక్ ఖాతాలు, అనుమానాస్పద బ్యాంకింగ్ లావాదేవీలు,ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచి,నిందితులను వేగంగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి నెల





మొదటి బుధవారం నిర్వహించే “సైబర్ జాగ్రూక్త దివస్” కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ వారియర్స్ ,విపిఓ,లు విద్యాసంస్థల సహకారంతో ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలు,ఓటీపీ,సీవివి,యూపీఐ,పిన్,బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని,అనుమానాస్పద లింకులు,క్యూర్ కోడ్‌లు,పెట్టుబడి మోసాలు,డిజిటల్ అరెస్ట్,పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# జయముఖి కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**చెన్నారావుపేట జులై 23 ప్రజావాణి** మండల పరిధిలోని నర్సంపేట జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు న్యాయం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం ఏబీవీపీ నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. కళాశాలలో గత మూడు నెలలుగా సరైన బోధన తరగతులు నిర్వహించకుండా విద్యార్థుల జీవితాలతో యాజమాన్యం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయకుండా, పరీక్షల నిర్వహణపై స్పష్టత ఇవ్వకుండా రోజులు గడుపుతూ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. యాజమాన్యం తీరు వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.?ఇన్ని రోజులు గడుస్తున్నా సమస్యను పట్టించుకోని కళాశాల యాజమాన్యం మరియు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులందరికీ న్యాయం జరిగేలా కళాశాల సిబ్బంది, పాలకవర్గం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయముఖి కాలేజ్ ఏబీవీపీ ప్రెసిడెంట్ ప్రణయ్, నాయకులు నిఖిల్, ఆకాష్, లోకేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి

- చట్టసభలో నూరు బాషా కార్పొరేషన్ ఏర్పాటుకై ప్రశ్నిస్తానని మల్లన్న హామీ
- దూదేకుల నూర్ భాషా జేపసీ లీగల్ సెల్ ఇంచార్జ్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో





**జమ్మికుంట జూలై 23 (ప్రజావాణి)** జమ్మికుంట ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని దీనిలో దూదేకుల నూర్ భాషా కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా పక్కన పెట్టిందని దీనిని తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని దూదేకుల నూర్ భాషా జేఏసీ లీగల్ సెల్ ఇంచార్జ్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో ఎమ్మెల్సీ మల్లన్న కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రానున్న వర్షాకాలపు శాసనసభ సమావేశాల్లో నూర్భాష కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రశ్నిస్తానని ఏర్పాటు చేసేంతవరకు వదిలి పెట్టనని ఈ సందర్భంగా మల్లన్న హామీ ఇచ్చారుఈ కార్యక్రమం లో నూర్భాష జేఏసీ జాయింట్ సెక్రెటరీ రంజాన్ ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు

# ధర్మారం గ్రామంలో లేయర్ కోళ్ల ఫారం దుర్వాసనతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు జిల్లా క లెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం** జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా: జన్నారం మండలం ధర్మారం గ్రామానికి అతి సమీపంలో ఏర్పాటు చేసిన లేయర్ కోళ్ల ఫారం నుంచి వస్తున్న తీవ్ర దుర్వాసన వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దుర్వాసన కారణంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో నివసించడం, రోడ్లపై తిరగడం కూడా కష్టంగా మారిందని వారు పేర్కొన్నారు.ఈ సమస్యను గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, పై అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని, కోళ్ల ఫారం యాజమాన్యం కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కాలుష్య నియంత్రణ మండలి, పశుసంవర్ధక శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే పరిస్థితులు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అదేవిధంగా, ప్రజలకు అంటువ్యాధులు, శ్వాసకోశ మరియు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ధర్మారం గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలు తీసుకోండి

- ఎల్-నినో నేపథ్యంలో అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- ఎంపీడీఓ, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష
- తాగునీటి గురించి ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది అంశాలపై చర్చ



**అనంత పురం జూలై 23 మన ప్రజా వాణి** :అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎల్-నినో నేపథ్యంలో తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీడీఓ దివాకర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి హరితో సమీక్ష నిర్వహించారు. ఎల్-నినో కారణంగా వర్షాలు తక్కువ కురిసే అవకాశం ఉంటుందని.. ఈ నేపథ్యంలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీలకు ఎంత మేర తాగునీరు అవసరం ఉంటుంది.. రిజర్వాయర్ నుంచి తగినంత నీరు రాకపోతే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా..తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# వంగ రాజేశ్వర్ రెడ్డి పరామర్శలు





**ప్రజావాణి,సిద్దిపేట, జూలై 23:** చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామ సర్పంచ్ దాసరి ఎల్లం యాదవ్ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎల్లం యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అదే విధంగా, సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సానపల్లి మాజీ సర్పంచ్ బోలగం రవీందర్ గౌడ్ (బి.ఆర్. గౌడ్) తండ్రికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రాష్ట్రంలో సమృద్ధి వర్షాల కోసం నేడు బీరంగూడ గుట్ట ఆలయంలో వరుణ జపం, హోమం

- దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు
- రైతాంగం సుభిక్షం, ప్రజల ఆయురారోగ్య శాంతి కోసం నిర్వహణ



**బీరంగూడ,జూలై 23 (ప్రజావాణి):**రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని సంకల్పిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బీరంగూడ గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నేడు ఉదయం 9 గంటలకు వరుణ జపం, వరుణ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) దేవనాదం తెలిపారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని సంకల్పించి ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యత నెలకొని రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వరుణ జపం, వరుణ హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కాలనీల అభివృద్ధే లక్ష్యం: శశిధర్ రెడ్డి

- నల్లూరి హైట్స్‌లో సొంత నిధులతో 210 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం
- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని వెల్లడి



**పటాన్‌చెరు, జూలై 23 (ప్రజావాణి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తానని అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్‌లోని నల్లూరి హైట్స్ కాలనీలో తన సొంత నిధులతో 210 మీటర్ల సీసీ రహదారి నిర్మాణ పనులను చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ పడబోనని, కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై వెంటనే స్పందిస్తూ, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. బీరంగూడ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు చుక్క రెడ్డి, నరేందర్ రెడ్డి, రాంచంద్ర రెడ్డి, మురళి, వెంకట్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్‌కు నూతన సారథి వెన్న రాజుకు ఘనసన్మానం



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వెన్న రాజును ఎల్కతుర్తి మండల జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పప్పుల గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పప్పుల గంగాధర్ మాట్లాడుతూ, వెన్న రాజు నాయకత్వంలో హుస్నాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. సామాజిక న్యాయం, అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలని పేర్కొన్నారు.నూతన అధ్యక్షుడు వెన్న రాజు మాట్లాడుతూ,తనపై పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాచెర్ల మల్లయ్య,మాచెర్ల మల్లేశం, మాచెర్ల శ్రీనివాస్,మాచెర్ల నరేష్తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని వెన్న రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ సన్మానం చేశారు.కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# 8 ఏళ్ల పాత కేసులో దోషిగా తేలిన నిందితుడు

- కోర్టులో వాదనలు వినిపించి రూ.1000 జరిమానా విధింపు.
- పస్రా పోలీసుల కృషితో నిందితునికి శిక్ష.
- ఐపిసి 324 కేసులో కోర్టు తీర్పు.
- పస్రా ఎస్సై తాజుద్దీన్ పస్రా పోలిస్ స్టేషన్.




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** గోవిందరావుపేట మండలం పస్రా పోలీస్ స్టేషన్‌లో 2018లో నమోదైన దాడి కేసులో నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ ములుగు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించింది.పోలీసుల వివరాల ప్రకారం, పస్రా పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.35/2018, ఐపీసీ సెక్షన్ 324 కింద నమోదైన కేసు (సి.సి. నెం.347/2018)పై విచారణ పూర్తి చేసిన గౌరవ న్యాయస్థానం జూలై 22న తీర్పు వెల్లడించింది. ఈ కేసులో నిందితుడు వల్లూరి సుబ్బారావును సెక్షన్ 248(2) సీఆర్.పి.సి. ప్రకారం దోషిగా నిర్ధారించి రూ.1,000 జరిమానా విధించింది.ఈ కేసు విజయవంతంగా ముగియడంలో ప్రభుత్వ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ శంకర్ 8712658366 సమర్థవంతంగా వాదనలు వినిపించగా, పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాజుద్దీన్, సీడీఓ శ్రీలత కేసు నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.నేరాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పస్రా పోలీసులు సమర్థవంతంగా వ్యవహరిస్తూ, కేసులను వేగంగా విచారణకు తీసుకెళ్లి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల ములుగు జిల్లా పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తారని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

# ఎస్ఐఆర్‌లో పాల్గొని ఓటు హక్కును పరిరక్షించుకోండి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- పటాన్‌చెరులో ఎస్ఐఆర్ అవగాహన కోసం 30 ప్రచార రథాలకు శ్రీకారం
- ఆగస్టు 3లోపు దరఖాస్తులు పూర్తి చేయాలని పిలుపు








**పటాన్‌చెరు, జూలై 23 (ప్రజావాణి):**ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలంటే అర్హులైన ఓటర్లు ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3లోపు తమ దరఖాస్తులను పూర్తి చేయాలని ఆయన కోరారు.గురువారం పటాన్‌చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని అన్నారు. పటాన్‌చెరులో శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేసుకోవాలని, లేకపోతే విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్‌చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని తొమ్మిది డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాల పరిధిలోని ప్రతి వార్డుకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ప్రార్థనా స్థలాలు, విద్యాసంస్థలు, పార్కులు, మార్కెట్లు, క్రీడా ప్రాంగణాలు, పారిశ్రామిక ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో జాతీయ రహదారి విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

- పనులను త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రజావాణి జూలై 23:** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి: ఎస్పీ నరసింహ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి 65 (చీఐ 65) కు సంబంధించి జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ సంయుక్తంగా పరిశీలించారు. జాతీయ రహదారుల అథారిటీ (చీనాూ×) అధికారులతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిశితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులను నిర్దేశిత గడువులోగా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.తదుపరి జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు, జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, ప్రజావాణి జూలై 23:**సూర్యాపేట పరిధిలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కలెక్టర్ అన్నారు.తనిఖీలో భాగంగా ముందుగా కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, వెజిటబుల్ రూమ్, బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించారు. సరుకుల నిల్వ విధానం, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కూరగాయలను, సరుకులను నాణ్యత దెబ్బతినకుండా వెలుతురు తగులు విధంగా ఎత్తైన ప్రదేశంలో భద్రపరచాలని, గుడ్లను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.అనంతరం పదవ తరగతి గది పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు కొద్దిసేపు హిందీ పాఠాన్ని బోధించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం కంప్యూటర్ ల్యాబ్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లేగ్రౌండ్‌ను విస్తరించాలని విద్యార్థులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు.మెస్ కమిటీలు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ప్రతిరోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించాలని, వారు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్లు, డోర్లు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అక్రమ అరెస్టును ఖండిస్తూ పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం

- మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- జిల్లెల తిరుపతిరెడ్డి కనుమల్ల రామకృష్ణ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి ఇంగ్లే రామారావు





**జమ్మికుంట జులై 23 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాఇల్లందకుంట మండల కేంద్రంలో నీట్ పరీక్ష పత్రాలు లీక్ అంశం పట్ల లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీకాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందినీట్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థుల పోరాటానికి సంఘీభావం తెలిపిన పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అక్రమ అరెస్టును ఖండిస్తూ పీఎం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందినీట్ ఎన్ ఈ ఈటి పేపర్ లీకేజీ వ్యవహారంతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని వారి పోరాటానికి సంఘీభావం తెలపడానికి వెళ్లిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా పీఎం నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళన నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పేపర్ లీకేజీ వంటి తీవ్రమైన అంశంలో బాధితులకు అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకుడిని అడ్డుకోవడం అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని వారు పేర్కొన్నారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న పరీక్షల అవకతవకలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడిన బాధిత విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ ని లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకరమనిఅన్నారువిద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిరంతరం పోరాడుతుందని ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు విద్యార్థుల హక్కులను పరిరక్షించేందుకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో జిల్లెల తిరుపతిరెడ్డి కనుమల్ల రామకృష్ణ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి ఇంగ్లే రామారావు పెద్ది శివకుమార్ కనుమల్ల సంపత్ అన్నం ప్రవీణ్ ఏలేటి రఘుపతి రెడ్డి బక్కతట్ల రవీందర్ కల్లెం సత్యనారాయణరెడ్డి వంగ రామకృష్ణ ఎక్కటి మధు సూదన రెడ్డి గంధం రవీందర్ మీద రాజయ్య మూడేళ్ళ రమేష్ గురుకుంట్ల స్వామి బండి మల్లయ్య మూడెత్తుల మల్లేష్ మర్రి వీరారెడ్డి ఆకుల రాము జిల్లెల సందీప్ రెడ్డి గూడెపు ఓదేలు గోలి కిరణ్ పరమేష్ కారింగిల రాజేందర్ బొమ్మ శ్రీనివాస్ మట్ట అరవింద్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి అకినేపల్లి వెంకటేష్ ఎడ్ల కిషన్రెడ్డి పశునుటి అన్వేష్ ఆరే రమేష్ రెడ్డి భోగం చిరంజీవి రెడ్డి సారంగం భోగం సాయిరాం రావుల రాజబాబు సామల రాజిరెడ్డి ఇంద్రారెడ్డి రేణికుంట్ల రవీందర్ కుమారస్వామి ఐలయ్య సామ శ్రీనివాస్రెడ్డి రవీందర్ రెడ్డి వంశీ జలేందర్ రెడ్డి తిరుపతి శంకర్ రాజయ్య పెద్ద గట్టయ్య చిన్న గట్టయ్య అజ్గర్ పాషా ఎండి లాల్ రాజు మోహన్ కుమార్ అశోక్ గణేష్ రాకేష్ వంశీకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు

# మదినగూడ--సంగారెడ్డి జాతీయ రహదారి పనులు వేగవంతం చేయాలి: సీపీఎం

- నాసిరకం పనులతో ప్రజలకు నరకయాతన.. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

పటాన్‌చెరు, జూలై 23 (ప్రజావాణి): మదినగూడ నుంచి సంగారెడ్డి వరకు జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సీపీఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ముత్తంగి, ఇస్నాపూర్, లక్డారం తదితర ప్రాంతాల్లో రహదారి పనులు, గుంతలు, ట్రాఫిక్ సమస్యలను సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం ఏరియా నాయకుడు కే. రాజయ్య మాట్లాడుతూ, రెండేళ్లు గడిచినా జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పనుల్లో నాణ్యత లోపించడంతో పాటు ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల సంగారెడ్డి నుంచి లింగంపల్లి వరకు అనేక ప్రాంతాల్లో ప్రతిరోజూ గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని పేర్కొన్నారు. వర్షాకాలంలో రహదారిపై గుంతలు నీటితో నిండిపోవడం వల్ల ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు ప్రమాదాలకు



గురవుతున్నాయని, పలువురు గాయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోరీలు, మ్యాన్‌హోల్స్ నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్ల అవి కొద్ది రోజుల్లోనే దెబ్బతింటున్నాయని ఆరోపించారు. కవలంపేట, గణేష్‌గడ్డ, రుద్రారం, ఇస్నాపూర్, ముత్తంగి, పటాన్‌చెరు, బీరంగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, అత్యవసర పరిస్థితుల్లో రోగులను హైదరాబాద్ కు తరలించడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. జాతీయ రహదారి అధికారులు, జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని పనులను వేగవంతం చేయడంతో



పాటు నాణ్యతను నిర్ధారించాలని, నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని అవసరమైతే కాంట్రాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో సీపీఎం ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, నాయకులు సదాశివరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కేకే స్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

మేడిపల్లి జూలై 23 (మన ప్రజావాణి) బోడుప్పల్ లోని కేకే స్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిపుణులైన వైద్యబృందం అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించి ఓ పేషెంట్ను పేషంట్ ను ప్రాణాపాయం నుంచి కాపాడి అందరిమన్ననలను పొందగలిగారు .అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సను వైద్యులు దాదాపు అయిదు గంటలపాటు నిర్వహి పేషెంట్కు మళ్లీ ప్రాణం పోశారు.పూర్తి వివరాలను శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందం గురువారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.గోడమీద నుంచి కిందపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్ ను ఎమర్జెన్సీ ఎక్స్ ప్లోరేటరీ లాపరోటమీతో పాటు,థొరాకోటమీ నిర్వహించి ఓమెంట ప్యాచ్ రిపేర్ చేయడంతో పాటు డయాఫ్రాగ్మాటిక్ హెర్నియా రిపేర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని వివరించారు. ప్రస్తుతం పేషెంట్ తమ పర్యవేక్షణ కోలుకుంటున్నారని వెల్లడించారు.



అత్యంత క్లిష్టమైన ఈ ఆపరేషన్ను వైద్యులు డాక్టర్ సాయిభార్గవ్(లాపరోస్కోపిక్ సర్జన్)డాక్టర్ అరుణ్ కనాల (థొరాసిక్ సర్జన్) డాక్టర్ జి.క్రాంతి కిరణ్ ( క్రిటికల్ కేర్ అనస్తీషియా నిపుణులు డాక్టర్ కృష్ణస్వామి(పల్మనాలజిస్ట్) లు విజయవంతంగా నిర్వహించడంలో తమవంతు కృషి చేశామని సందర్భంగా కేకే స్వర ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ మోటే మాట్లాడుతూ సమయానికి సరైన నిర్ధారణ వైద్యబృందం సమన్వయం.ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయగలిగామన్నారు. అత్యవసర,సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించడం తమ ఆసుపత్రి ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఇతర ఆసుప త్రులతో పోల్చితే తమ ఆసుపత్రిలో క్లిష్టమైన ఆపరేషన్లను తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో సమానంగా వైద్య సేవలను తక్కువ వ్యయంతో అందించడానికి తమవంతు కృషి చేస్తున్నామని శ్రీకాంత్ మోటే వివరించారు.ఈ సమావేశంలో ఆసుపత్రి డైరెక్టర్ రవీందర్.ఆర్ఎంవో డాక్టర్ కుమారస్వామి లతో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిశాలోని పూరీలో కేటీఆర్ సైకత శిల్పం

- కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు
- పూరీ తీరాన ఏర్పాటు చేసిన చిర్రా రవీందర్ యాదవ్
- తెలంగాణ ఫ్యూచర్ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలని వెల్లడి
- కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం
- మారింది ప్రభుత్వమే.. ప్రజల మనస్సులో స్థానం కాదు
- ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో స్పష్టం
- పర్యాటకులను ఆకట్టుకున్న కేటీఆర్ సైకత శిల్పం
- తమ ఫోన్ లో కేటీఆర్ ఫోటోలను తీసుకుంటూ శుభాకాంక్షలు తెలిపిన టూరిస్టులు
- సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్




శేరిలింగంపల్లి,జూలై23(మన సమగ్ర ప్రజావాణి):-భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. 50వ జన్మదినం సందర్భంగా పూరీ తీరాన ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.శేరిలింగంపల్లికి చెందిన ఉద్యమ కారుడు చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంను ఏర్పాటు చేశారు.కేటీఆర్ పై తమకు ఉన్న అభిమానాన్ని చాటారు. తెలంగాణ ఫ్యూచర్ సీఎం అంటూ పేర్కొన్నారు. టూరిస్టులు కేటీఆర్ సైకత శిల్పం చిత్రాన్ని తమ ఫోన్ లల్లో ఫోటోలు తీసుకొని మురిసిపోయారు.తెలంగాణ ఫ్యూచర్ సీఎం కేటీఆర్ అంటూ జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు.తెలంగాణలోని కేటీఆర్ కోట్లాది మంది ప్రజల నమ్మకం కేటీఆర్ అని నిర్వాహకులు పేర్కొన్నారు. మారింది ప్రభుత్వమే.ప్రజల మనస్సులో స్థానం కాదు, ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ అంటూ సైకత శిల్పంలో పేర్కొన్నారు.సైకత శిల్పంను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని వెల్లడించారు. పార్టీ అధినేత కేసీఆర్ మార్గదర్శకంలో కేటీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండమైన మెజార్టీని సాధించబోతున్నామని తెలిపారు.ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టే పరిస్థితులు దగ్గర్లోనే ఉన్నాయని,కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలను ఘనంగా చిర్రా రవీందర్ యాదవ్ నిర్వహించారు.పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.

# క్రాప్ ఇన్సూరెన్స్ నమోదుకు రేపే ఆఖరు తేదీ మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ

వత్సవాయి జులై 23 మన ప్రజావాణి:రైతులు ఆఖరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి. మండల పరిధిలోని రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న పంట బీమా (క్రాప్ ఇన్సూరెన్స్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వత్సవాయి మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు.వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వివిధ పంటలకు బీమా నమోదు చేసుకునేందుకు రేపే (జులై 24) చివరి తేదీగా ఖరారు చేసినట్లు ఆయన మీడియా ద్వారా వెల్లడించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన ప్రధాన పంటలకు ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవడానికి గడువు దగ్గరపడిందని, ముఖ్యంగా పత్తి పంటకు జులై 24, 2026 వరకు మాత్రమే అవకాశం ఉందని స్పష్టం చేశారు.?ఆర్థిక ధీమా కోసమే ఉచిత బీమా ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, పురుగులు



లేదా తెగుళ్ల వల్ల పంట నష్టం వాటిల్లితే రైతులు ఆర్థికంగా కుదేలు కాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పంట బీమా అవకాశాన్ని కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు.కావున ఆయా పంటలను సాగు చేసిన రైతులందరూ నిర్దేశిత గడువు ముగిసేలోపే తమకు సమీపంలో ఉన్న మీ-సేవ (MeeSeva) కేంద్రాల్లో గానీ, కామన్ సర్వీస్ సెంటర్ల (CSC) లో గానీ లేదా రైతు సేవా కేంద్రాలలో తమ వివరాలను సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు.సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందే పూర్తి చేయాలి చివరి రోజున అందరూ ఒక్కసారిగా లాగిన్ అవ్వడం వల్ల సర్వర్ డౌన్ అవ్వడం లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఏవో తెలిపారు.అందువల్ల రైతులు ఆఖరి నిమిషం వరకు వేచి చూడకుండా, వెంటనే తమ వద్ద ఉన్న ఆధారాలతో ఇన్సూరెన్స్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి. సత్యనారాయణ కోరారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో విశేష కృషి.. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు ఎమ్మెల్యే సత్కారం



గుడిపల్లి, జూలై 23 (ప్రజావాణి): గుడిపల్లి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో విశేష కృషి చేసి, ప్రత్యేక చొరవతో సమన్వయం చేస్తూ ప్రక్రియను సకాలంలో పూర్తయ్యేలా కృషి చేసిన మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి, సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేస్తూ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా శుద్ధి అత్యంత కీలకమైన అంశమని, ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించిన అధికారులను అభినందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సేవలను గుర్తించి ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిగొండ ఇన్చార్జ్ యం.పి.ఓ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సన్మానం



ముదిగొండ జూలై 23 ప్రజావాణి ప్రతినిధి ముదిగొండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామకృష్ణ ముదిగొండ మండల ఎంపీఓ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రామకృష్ణ ఇన్చార్జ్ యం.పి.ఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించడం సంతోషదాయకమని, మండలంలోని పంచాయతీల అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ఆయన శ్రమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖాజా (ముదిగొండ మండల ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు),పునుగుల కోటేష్ యాదవ్ (బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు),కొమ్మూరి రమేష్ (మండల నాయకులు) అంతోటి శిరీష ఉదయ్ (ముదిగొండ బిఆర్ఎస్ యూత్ నాయకులు) ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

వీర్నపల్లి జూలై 23 ప్రజావాణి: కేసీఆర్ ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున గ్రామ శాఖ అధ్యక్షులు కముటం నాగరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి వీర్నపల్లి గ్రామల నుండి 30 మందికి కంటి ఆపరేషన్ చేయించడానికి ఎల్ వి ప్రసాద్ సిరిసిల్ల హాస్పిటల్ కి ప్రాథమిక పరీక్షల నిమిత్తం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం,మాజీ మండల అధ్యక్షులు గుగులోతు శ్రీరామ్ నాయక్ ,వీర్నపల్లి మాజీ ఉపసర్పంచి బోయిని రవి,నాయకులు పద్మయ్య, పర్షరాములు, రాజేష్ బాబు, అరుణ్ కుమార్, పిర్యానాయక్ పాల్గొన్నారు



# ఎన్ఆర్ఎల్ఎమ్ జాతీయ బృందం చెన్నారావుపేట సందర్శన





చెన్నారావుపేట జూలై 23 ప్రజావాణి మండల పరిధిలోని ఆశాజ్యోతి మండల సమాఖ్యను జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్(ఎన్ఆర్ఎల్ఎమ్)జాతీయ రిసోర్స్ పర్సన్స్ మహమ్మద్ హసేన్, గిరీష్ ప్రధాన్, ఎస్ఇఆర్ పి ఐబి నుంచి స్వర్ణలత గురువారం సందర్శించారు. (ఎంసీఎల్ఎఫ్) విజన్ ప్లస్ కార్యక్రమంపై అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మహిళల భవిష్యత్తు కార్యాచరణ, ఆర్థిక సాధికారత, జీవనోపాధులు, పర్యవేక్షణ, జెండర్ కమిటీల పనితీరుపై జాతీయ బృందం సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం టీమ్ ఖాదర్ పేట గ్రామాన్ని సందర్శించింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎం అనిల్ కుమార్, ఎపిఎం తిలక్, ఎంఎస్ ఓబీలు, సీసీలు కట్టయ్య, మాణిక్యం, సమాఖ్య ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురంలో ఆలయాలకు విద్యుత్ సౌకర్యం





చెన్నారావుపేట జూలై 23 ప్రజావాణి మండలం పరిధిలోని కోనాపురం గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి, శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గురువారం విద్యుత్ పనులు వేగవంతంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ట్రాన్స్‌ఫార్మర్ నుండి కొత్త స్తంభాలు నాటి ఆలయాలకు లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాల విద్యుదీకరణకు కృషి చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సర్పంచ్ మైదం రాకేష్, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండల నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి ఆవుల రాములు, అర్చకులు శ్రీకృష్ణచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం మోడల్ స్కూల్‌లో షీ టీం అవగాహన సదస్సు



మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 23, ప్రజావాణి: భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం మోడల్ స్కూల్‌లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు,విద్యార్థినుల భద్రత కోసం షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరైనా మహిళలపై అసభ్యంగా లేదా అనుచితంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం మొబైల్ నంబర్ 8712658162 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930 కు ఫిర్యాదు చేయాలని వివరించారు.

# వరికి బదులు ఆరుతడి పంటలు వేయాలి: ఏవో గోపాల్ రెడ్డి

**చెన్నారావుపేట జూలై 23 ప్రజావాణి** మండలంలోని అక్కల్ చెడ, చెన్నారావుపేట, కందిగడ్డ తండా, చెరువుకొమ్ము తండా, శంకరం తండాలలో ఎల్-నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలపై గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, భూగర్భ జలాలు తగ్గి విద్యుత్ సరఫరాపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. కావున రైతులు అధిక నీరు అవసరమయ్యే వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలైన చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలను సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శశికుమార్, తిరుపతి, కరిష్మా, కిరణ్మయి,సర్పంచులు భూక్యా బుజ్జి సురేష్, కంది శ్వేతా కృష్ణ చైతన్య, మహబూబ్ సింగ్, జ్యోతి సహదేవుడు, భూక్యా లావణ్య, ఏఈఓలు శశికుమార్, తిరుపతి, కరిష్మా, కిరణ్మయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పణ...



**పెనుగంచిప్రోలు జులై 23 మన ప్రజావాణి** :పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి పెనుగంచిప్రోలు గ్రామ మహిళలు ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు..వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సారెను అమ్మవారికి అందజేశారు, అనంతరం సారె తీసుకువచ్చిన వారికి వేద పండితుల ఆశీర్వచనం, అన్నప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, సూపరింటెంట్ రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, నవీన్, మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్,గ్రామ మహిళాలు,భక్తులు పాల్గొన్నారు.

# మోతె మండల కేంద్రంలో రాహుల్ గాంధీ పై దాడిని ఖండిస్తూ శాంతియుత నిరసన

- మోదీ దిష్టి బొమ్మ దగ్ధం.....



AICC,TPCC పిలుపుమేరకు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత శ్రీ రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేసి గాయపరిచిన మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా లిమోతె మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న ఆధ్వర్యంలో మండల కేంద్రము లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన నిర్వహించి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు... ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొప్పురాజు సతీష్ బాబు మరియు మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు గార్లు మాట్లాడుతూ 25 లక్షల మంది విద్యార్థులతో చెలగాటం ఆడుతూ అనేకమంది మరణానికి కారణమైన నీట్ ప్రశ్న పత్రాలు లీకేజ్ బాధ్యులపై చర్యలు తీసుకొని అసమర్థ ప్రధాని మోడీ అని ఎద్దేవా చేశారు నీట్ పరీక్షల లీకేజీపై ప్రధాని స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం సరికాదని,2029లో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తామని,ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ అంజి, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రతి ఓటు కీలకం ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 23 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ఆశించిన వేగంతో సాగడం లేదని, ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో ఎస్ ఐ ఆర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించారు.ప్రతి ఓటు ఎంతో కీలకమని, ఒక్క ఓటు కూడా వృథా కాకుండా ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకునేలా సహకరించాలని కోరారు.పార్టీ నాయకులు, బూత్ స్థాయి ఇన్ఛార్జీలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఇంటింటికీ వెళ్లి ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి
- డిమాండ్ చేస్తున్నతెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షుడు అంబాలహరీష్



**జమ్మికుంట జులై 23 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా బాలికల హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలని ఈ యొక్క సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షుడు అంబల హరీష్ డిమాండ్ చేశారుగత వారం రోజుల నుండి కస్తూర్బాపాఠశాలలో ఉన్న విద్యార్థినిలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నంలో పురుగులు రావడం నీళ్లతో సాంబార్ చేయడం అదేవిధంగా విద్యార్థులకు వాటర్ సౌకర్యం లేకపోవడం వల్ల స్నానం చేయడానికి బహిర్భూమికి వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రిన్సిపాల్ చూసి చూడనట్టు వ్యవహరించడం వల్ల ఇక్కడ ఉన్న సమస్యలను మండల అధికారులకు గాని జిల్లా అధికారులకు గాని తెలియజేయకుండా ఎవరైనా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పితే వారిని భయాందోళనలకు గురి చేయడం చేస్తుందని పేర్కొన్నారు కూత వేటు దూరంలో ఉన్న మండల అధికారులు కూడా కనీసం వచ్చి విద్యార్థులను పరామర్శించకపోవడం విద్యార్థుల పట్ల విద్యాధికారుల నిర్లక్ష్యం కనబడుతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కానీ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని లేనియెడల తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు

# నీట్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి.....

- విద్యార్థుల ఉసురు పోసుకోవద్దు, నీట్ పేపర్ లీకేజీపై బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సమరం.....
- నీట్ అక్రమాలపై కోదాడలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం







**కోదాడ, జూలై 23(ప్రజావాణి):** నీట్ పరీక్షల లీకేజీ, నిర్వహణలో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, పోరాడుతున్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోదాడ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. గురువారం బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ మీరా ఆధ్వర్యంలో బీఆర్ఎస్వీ కోదాడ పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని ఆధ్యక్షతన పట్టణంలో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివిన చదువుకు విలువ లేకుండా చేస్తూ, వారి భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. విద్యార్థుల ఉసురు పోసుకుంటే ఎంతటి ప్రభుత్వాలైనా కుప్పకూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. ?ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా పరీక్షల వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, న్యాయం కోసం నిరసిస్తున్న విద్యార్థులపై మోపిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు, సీపీఎం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోటగిరి వెంకటనారాయణ, ఎంఎల్ పార్టీ నాయకుడు ఉదయగిరి, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ మునీర్, వికలాంగుల సంఘం అధ్యక్షుడు గిద్దె రాజేష్, గుండెపంగు రమేష్ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు,పీడీఎస్యూ నాయకుడు రవి, బీఆర్ఎస్ నాయకులు బత్తుల ఉపేందర్, సంపేట ఉపేందర్, ఖరీమ్, మీరా, ఆసిఫ్, మణికంఠ, సతీష్, నవీన్, చలిగంటి వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం

- మోడీ నిరంకుశత్వానికి రాహుల్ అరెస్ట్ నిదర్శనం
- డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ శాంతియుత నిరసన ర్యాలీ
- నిరసనలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,







**మేడిపల్లి జూలై 23( మన ప్రజావాణి)** కాంగ్రెస్ అగ్రనేత,లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ ప్రధాన రహదారి బోడుప్పల్ కామన్ నుంచి మేడిపల్లి వరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,నేతలు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదువుకున్న లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారంలో పుడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.బాధితు పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీ పై పోలిసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు.అరెస్టులకు అక్రమ కేసులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏమాత్రం భయపడనని స్పష్టం చేశారు.విద్యార్థులు,నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని భవిష్యత్తులో మరింత ఉధృతం చేస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్, చెంగిచెర్ల,మేడిపల్లి, పీర్జాదిగూడ, డివిజన్ల అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,పోగుల దిలీప్ రెడ్డి,బండి శ్రీరాములు గౌడ్, తుంగతుర్తి రవి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,బోడుప్పల్ మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,డీసీసీ సెక్రెటరీ ఏనుగు జలంధర్ రెడ్డి, విశ్వం గుప్త,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలు



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 23** :తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదినోత్సవాన్ని యువజన కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మనో వికాస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీనాక్షి నటరాజన్ నిరంతరం కృషి చేస్తున్నారని, పార్టీ శ్రేణులకు ఆమె అందించే మార్గదర్శకత్వం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆమెకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుంటారని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దేశ యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసి, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులను వెంటనే చట్టపరంగా శిక్షించాలని, ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర సంబంధిత శాఖ మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిజాయితీ ఉండాలని, యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాకం రవి, ఒరగంటి సురేందర్ లు పాల్గొన్నారు.

# ఎంపీ వంశీకృష్ణ పర్యటనను అడ్డుకోవడం సరైనది కాదు

- ఎంపీ వంశీకృష్ణ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**మన ప్రజావాణి మందమర్రి:- జులై 23** గత మూడు రోజుల క్రితం జిల్లాలోని గూడెం సమీపంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసేందుకు విచ్చేస్తున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను, ప్రభుత్వ అధికారులను సొంత పార్టీ నేతలైన లక్సెట్టిపేట్, దండెపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంపీ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపి వేస్తూ, ఎంపీ వంశీకృష్ణ ను అవమానపరిచేలా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అది కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం కాదని, విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాన్ని స్పష్టం చేశారు. కాకా వెంకటస్వామి కుటుంబ సభ్యులు పదవుల్లో లేనప్పుడు సైతం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సేవా కార్యక్రమాలకు రాజకీయ రంగు పులుమడం తగదని సూచించారు. వారి చర్యలను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఖండించాలని కోరారు. అదేవిధంగా బుధవారం జిల్లాలోని దండెపల్లి లో అంబేద్కర్ సంఘం పేరుతో కొంతమంది కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, ఎంపి వంశీకృష్ణ పై ఆరోపణలు చేశారని తెలిపారు. అంబేద్కర్ సంఘం ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉండాలని, అంబేద్కర్ సంఘం నాయకులు ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా ఉండకుండా స్వచ్ఛందంగా ఉంటూ, దళితులకు అండగా వారి హక్కులకై పోరాడాలని హితవు పలికారు. కానీ అంబేద్కర్ సంఘం ముసుగులో దళిత ఎంపీపై విమర్శించడం వారి జాతిని వారే అవమానించినట్లే అని తెలిపారు. ఇప్పటికైనా దండేపల్లి అంబేద్కర్ సంఘం నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఇదే నాయకులు బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ పర్యటనను అడ్డుకోకపోవడం శోచనీయమని తెలిపారు. వెంటనే వారు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నీట్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల పోరాటానికి మద్దతుగా ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని, పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సైతం ఖండిస్తున్నామన్నారు. వెంటనే నీట్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఫీు సంతోష్, కనకం రాజు, మద్దెల విజయ్, సుద్దాల రాజ్ కుమార్, సోమారపు సామిల్, జుమ్మడి విశ్వనాథ్, దుర్గ మల్లయ్య, తుంగపిండి విజయ్, గడ్డం శ్రీనివాస్, చిప్పకుర్తి శశిధర్, కంది ప్రదీప్, రెడ్డి రాజుల సాయికిరణ్ లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**తవణంపల్లి పల్లి జూలై 23 ప్రజావాణి:** తవణంపల్లి మండల కేంద్రంలోని పొన్నేడుపల్లి మరియు పట్నం గ్రామాలను ఈగల్ టీం వారిచే మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తుల భాగస్వామ్యంతో ఈగల్ టీం అవగాహన కార్యక్రమంలో తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు మరియు పోలీసు సిబ్బందులు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గంజాయి, మద్యం తదితర మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజం పడే దుష్ప్రభావాలను పోలీసులు వివరించారు. ఈ మేరకు ఈగల్ టీం వారు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల సాగు, రవాణా, విక్రయాల వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాలు కు సంబంధించిన సమాచారం తెలిపిన వెంటనే పోలీసులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రోడ్లు, వసతుల కరువు

● కాలనీవాసుల ఆవేదన

**మన ప్రజావాణి, మందమర్రి:- జూలై 23 :**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇచ్చి 20 నెలలు గడిచినా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మాత్రం కనీస వసతులు, రోడ్లు కరువయ్యాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాకాలంలో కాలనీలోని రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని తెలిపారు. రోడ్లకు 20 నెలల క్రితమే రోడ్లు మంజూరు అయినట్లు మున్సిపాలిటీ అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడమే తప్ప ఇంతవరకు పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. రోడ్లు మంజూరు అయ్యాయని చెబుతున్నా ఇప్పటివరకు పనులు ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. వర్షాలకు రోడ్లన్నీ బురద మయంగా మారాయని తెలిపారు. కాలనీలో వీధి దీపాలు సరిగా లేవని, ఉన్న వీధి దీపాలు సరిగా పనిచేయడం లేదన్నారు. దీంతో రాత్రుళ్లు చీకటిగా ఉండి దొంగల భయం, పాముల బెడద ఉందని భయాందోళనలు వ్యక్తం చేశారు. కాలనీలో గడ్డి, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి, రోడ్లే కనిపించని పరిస్థితి నెలకొందని వాపోయారు. పారిశుద్ధ్య పనులు లేక దోమల బెడద అధికంగా ఉందన్నారు. పక్కనే ఉన్న క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీకి మన కంటే ఆలస్యంగా పట్టాలు ఇచ్చినా, అక్కడ సిసి రోడ్లు, సెంటర్ లైట్లు, వీధి దీపాలు, సిసి కెమెరాలు, బోర్ కు కరెంట్ మీటర్లు, బోర్ కరెంట్ బిల్లు అన్ని మున్సిపాలిటీ వారే వేశారన్నారు. అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడ మాత్రం ఎందుకు ఇలా ఉందో అర్థం కావడం లేదని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీకి సంబంధించిన అధికార పార్టీ నాయకులు, మున్సిపాలిటీ అధికారులు 20 నెలలుగా కాలనీవాసులను మభ్యపెడుతున్నారే తప్ప ఏమీ చేయడం లేదని ఆరోపించారు. స్థానిక నాయకులు కాలనీ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లడం లేదనే అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.





# ముప్పిరితోట గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం -- మహిళలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న

● ప్రభుత్వం: విప్ విజయరమణారావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 23:**రెండున్నరేళ్ల క్రితం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముప్పిరితోట గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు.గురువారం ముప్పిరితోట గ్రామంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కవితతో కలిసి గోదావరిఖని--ముప్పిరితోట--గర్రెపల్లి మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ఎవరూ ప్రయత్నించలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి, 2024 డిసెంబర్‌లో పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆర్టీసీ డిపో ఏర్పాటు ప్రకటన చేయించామని తెలిపారు.రానున్న రెండు నెలల్లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి ఆర్టీసీ డిపోను ప్రారంభించి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పే అలవాటు తనకు లేదని, వారి అవసరాలను గుర్తించి నిరంతరం పనిచేస్తానన్నారు. రూ.12 కోట్ల వ్యయంతో ముప్పిరితోట గ్రామం మీదుగా నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను రెండు నెలల్లో పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు .రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, రాబోయే ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల కొత్త పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ మారం రాయమల్లు, తహసీల్దార్ యాకన్న,ఎంపీడీవో భాస్కర్‌రావు, నాయకులు రామిడి వెంకట్రామిరెడ్డి,సమా రాజేశ్వర్‌రెడ్డి, సంతోష్‌రావు,వెంకటేశ్వరరావు, దేవురాజు, లాలయ్య, పలు గ్రామాల సర్పంచులు,మహిళలు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.





# యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం -- పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి నిరసనలో పాల్గొన్న

● పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 23**న్యూఢిల్లీ, దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలకు నిరసనగా పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేపట్టిన ఆందోళనలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, యువత హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగ నియామక పరీక్షలను పూర్తి పారదర్శకంగా, ఎలాంటి పేపర్ లీకేజీలకు తావులేకుండా నిర్వహించాలని యువత చేస్తున్న న్యాయమైన డిమాండ్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు.పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను నిరాశపరిచిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువత, పేపర్ లీకేజీల బాధితులు న్యాయం కోసం పోరాడుతుంటే, వారి తరపున కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో గళమెత్తుతోందని తెలిపారు.అదేవిధంగా, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షల నిర్వహణలో పారదర్శకత, ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో వేగం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.



# భక్తిశ్రద్ధలతో వారాహి నవరాత్రులు

**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 23** పట్టణంలోని సిఐఎస్‌ఎఫ్ బ్యారెక్ లో గల దుర్గా దేవి దేవాలయంలో నిర్వహిస్తున్న వారాహి దేవి నవరాత్రుల మహోత్సవ వేడుకలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. వారాహి నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు అమ్మవారిని ప్రత్యేక పూజల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారాహి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది.నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శించుకునేందుకు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతి కోసం ప్రార్థనలు చేశారు. యువత, చిన్నారులు సైతం భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని సందర్శించారు.ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు అర్చకులు దామోదర చార్యులను దక్షణ తాంబూలాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన భక్తులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, మహిళా భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





# ఏరియా జిఎంను కలిసిన యాపల్ ఎస్‌బీఐ నూతన మేనేజర్



**మన ప్రజావాణి మందమర్రి:- జూలై 23** పట్టణంలోని యాపల్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) నూతన బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి కళారామన్ గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళారామన్ జిఎం రాధాకృష్ణ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు, ఏరియాలోని యాపల్ ఎస్‌బీఐ శాఖకు ఎన్నో సంవత్సరాలుగా విడదీయరాని అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. కార్పొరేట్ స్థాయి నుంచి బ్యాంకు యాజమాన్యంతో ఉన్న మంచి అనుబంధం వల్ల సింగరేణి కార్మికులకు మెరుగైన సేవలందుతున్నాయన్నారు.ఇదే స్నేహపూర్వక వాతావరణం, సుహృద్భావ సంబంధాలు మున్ముందు సైతం ఇలాగే కొనసాగాలని, సంస్థకు, సింగరేణి కార్మికులకు బ్యాంకు సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్నాపూర్ నుంచి పరిగి కి వెళ్లి రోడ్డు పనులు నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి

● సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటేష్ డిమాండ్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 23:**లక్నాపూర్ గ్రామం నుండి పరిగికి వచ్చే రోడ్డు నిన్న మొన్న కురిసిన వర్షానికి రోడ్డంతా బురదతో నిండిపోయింది. వచ్చిపోయి వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా చాలా ప్రమాదంగా మారింది. రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డు పైన మొరం మట్టి పోయకుండా బురద మట్టి పోయడం వలన వర్షానికి రోడ్డంతా బురుద అయ్యింది .ఆటో బైకు కారు ప్రజలు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా మారిపోయింది. రోడ్డుపైన బురద వలన ఎవరికైనా ప్రమాదం జరిగితే రోడ్డు కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి వెంటనే ఈ రోడ్డు బాగు చేయకుంటే సిపిఐ, ప్రజా సంఘాల, రైతు సంఘాల ,ఆధ్వర్యంలో రోడ్డుపైన ధర్నా నిర్వహిస్తామని వారు అన్నారుద

# టిడిపి నేత శ్రీనివాస్ రెడ్డి నీ కలిసిన బల్లాపల్లవి



**అనంతపురం : 23. జూలై మన ప్రజా వాణి :**అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి ని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి నేత రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి కి బొకే అందించి శాలువాతో సత్కరించారు.

# క్షయరహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి...!

● టీబి ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ నివేదిత

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యం లో గురువారం టిబి అలెర్ట్ ఇండియా డిస్ట్రిక్ట్ టిబి ఛాంపియన్స్ ట్రైనింగ్ జిల్లా క్షయ నివారణ కార్యాలయం సహకారం తో నిర్వహించడం జరిగింది,అందులో భాగంగా డాక్టర్ నివేదితా మాట్లాడుతూ క్షయ రహిత జిల్లాగా ఖమ్మం జిల్లా ముందుకు సాగాలని అందుకు అవగాహన కార్యక్రమాలు చేస్తూ పనిచేయాలని అన్నారు. సమాజం లోని టిబి ఛాంపియన్స్ యొక్క బాధ్యతలను తెలియజేశారు ముఖ్యంగా 0-14 సం॥రాలు లోపు పిల్లల్లో పెరుగుతున్నటువంటి టిబి కేసులు పై శ్రద్ధ వహించాల్సిన బాధ్యతలు తెలియజేశారు,ఈ కార్యక్రమం లో టిబి అలెర్ట్ ఇండియా సిబ్బంది వెంకట్ , డిపిఎం ప్రభాకర్, గంటయ్య, శివకుమారి మరియు క్షయ నివారణ సిబ్బంది ఇందిరా,ఉపేందర్, హిమామ్, రాజ్యలక్ష్మి, ఇందిరా, సురేష్ పాల్గొన్నారు.







# భానుపురి రైతు డైరీ డైరెక్టర్ల సమావేశం

● సకాలంలో సభ్యత్వాలు పూర్తి చేయాలి డీడీఎం రవీందర్




**చిలుకూరు జూలై 23:(ప్రజావాణి):**నాబార్డ్ సహకారంతో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేషన్ లో చిలుకూరు మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల మ్యాక్స్ లిమిటెడ్ డైరెక్టర్ల సమావేశానికి నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సూర్యాపేట ( డిడిఎం ) రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ మలోపేతానికి డైరెక్టర్లు రైతుల నుంచి సభ్యత్వాలు సేకరించి నాబార్డ్ నుండి వచ్చే నిధులు తో డైరీ డెవలప్మెంట్ కు డైరెక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలాన్నారు. త్వరలో స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి తో త్వరలోనే ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఐ.ఆర్.డి.ఎస్ నిర్వాహకులు రమేష్ సీఈవో అఖిల్ తాత్కాలిక చైర్మన్ కొడారు రాము, డైరెక్టర్లు నెల్లూరి నాగేశ్వరావు, పులగం ప్రభాకర్,కందుకూరి కృష్ణమూర్తి, కోడారు రాంబాబు, ఉబ్బపల్లి మంగమ్మ మాతంగి వీరస్వామి రైతులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేయడాన్ని ఖండించిన అనంతుల రాము

**చిలుకూరు, జూలై 23 (ప్రజావాణి):** ఈనెల 21, వ తారీఖున సిపిఐ పార్టీ నుండి ఏఐవైఎఫ్ అధ్యక్ష పదవి నుండి సస్పెండ్ చేస్తున్నట్టు సిపిఐ పార్టీ కార్యదర్శులు ప్రకటించిన దానిని గురువారం అనంతుల రాము దానిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. దానికి ముందు 20వ తారీకు నాడునే నేను సిపిఐ పార్టీకి,ఏఐవైఎఫ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపానని, దాని తర్వాత రోజు వారు నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని, నాపై ఉద్దేశపూర్వకంగానే ఇలా ప్రకటించారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నానని పత్రిక ప్రకటనలో తెలియజేశారు.



# ప్రమాదాలకు నిలయంగా మారిన సైడ్ డ్రైనేజ్.

● రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజల విన్నపం.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని ఐదో వార్డులో రోడ్డుకు ఆనుకొని ఉన్న బహిరంగ డ్రైనేజీ కారణంగా వాహనదారులు పాదచారులు నిత్యం ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు డ్రైనేజీకి రక్షణ గోడలు లేదా ఇనుప గ్రిల్స్ లేకపోవడంతో చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఉంది. రాత్రి వేళల్లో తగినంత వీధిదీపాలు లేకపోవడం వల్ల డ్రైనేజీ కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతామో అన్న భయంతో ప్రయాణం చేస్తున్నారు దీనిని పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు మరియు పంచాయతీరాజ్ ఏఈ పరిరక్షణ లోపం వలన ఇలా జరుగుతుందని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీని పూర్తి చేసి ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు అంటున్నారు

# భగవద్గీత 4వ అధ్యాయం పారాయణం చేస్తే పాపాలు తొలగుతాయా రేగి చెట్లుగా మారిన అప్సరసలకు శాపవిమోచనం ఎలా కలిగింది?



: శ్రీకృష్ణ పరమాత్మ మానవాళికి అందించిన దివ్య సందేశం భగవద్గీత. కురుక్షేత్ర సంగ్రామంలో నిర్వేదంతో ఉన్న అర్జునునికి కర్తవ్య బోధ చేస్తూ శ్రీకృష్ణుడు ప్రవచించిన దివ్య ప్రవచనమే భగవద్గీత! భగవద్గీతలోని ప్రతి అక్షరం పుణ్యప్రదమైనదే. విశేషించి గీతలోని నాల్గో అధ్యాయం విశేష ఫలదాయకం. ఘోరమైన శాపాలను కూడా తొలగించే శక్తి ఈ పారాయణకు ఉంది. భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణం వల్ల కలిగే ఫలం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఈ పారాయణం మహిమాన్వితం

భగవద్గీతలోని పరమ పవిత్రమైన నాలుగో అధ్యాయం గురించి, ఈ అధ్యాయం పారాయణ గురించి పద్మ పురాణంలో ఈ విధంగా వివరించి ఉంది. అదేంటో చూద్దాం.

### భరతుని కథ

పూర్వం వారణాసిలోని విశ్వేశ్వరుని ఆలయంలో భరతుడు అనే మహ నీయుడు భగవద్గీత నాలుగో అధ్యాయనాన్ని ప్రతినిత్యం శ్రద్ధాభక్తులతో పారాయణం చేస్తూ ఉండేవాడు. ఆ పారాయణ ఫలంగా అతడు పవిత్రుడై, కష్టనష్టాలను, సుఖదుఃఖాలను సమభావంతో స్వీకరిస్తూ, సమబుద్ధితో అనుభవిస్తూ ఉండే వాడు. ఒకసారి ఆతడికి మహాత్ములను సంద ర్శించాలనే కోరిక కలిగి వారు నివసించే ప్రదేశ ాలు వెతుక్కుంటూ పర్యటనకు బయల్దేరాడు.

### కన్యలుగా మారిన రేగుచెట్లు

ఒకరోజు భరతుడు ప్రయాణం చేసే మార్గంలో ఒక చోట సంధ్యా సమయం కాగా అక్కడున్న రెండు పెద్ద రేగి చెట్ల కింద విశ్రమించి, నిత్యం తాను పారాయణ చేసే భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని ప్రతి రోజు మాదిరి పారాయణ చేశాడు. బయల్దేరే సమయంలో తన ముందు రాలిన రెండు రేగి పండ్లను తన సంచిలో వేసుకుని బయల్దేరాడు. అయితే ఇక్కడ ఒక చిత్రం జరిగింది. ఆ రెండు రేగి చెట్లూ ఐదు రోజుల్లో ఎండిపోయాయి. వాటిలోని జీవులు ఒక ఇంట ఇద్దరు బాలికలుగా జన్మించారు. అంతేకాదు వారికి పూర్వ జన్మ జ్ఞానం కలిగింది. ఒకమారు ఏదో పని మీద వెళ్తున్న భరతుడు మరో ఊరిలో ఉన్న వారి ఇంట విడిది చేశాడు. వారు భరతునికి అర్ఘ్యపాద్యాదులిచ్చి తమ పూర్వ జన్మ వృత్తాంతం ఆయనకు ఇలా చెప్పసాగారు.

### కన్యల పూర్వజన్మ వృత్తాంతం

ఒకప్పుడు గోదావరీ తీరాన సత్యతవుడు అనే యోగిపుంగవుడు ఘోర తపస్సు చేస్తూ ఉండేవాడు. ఇంద్రుడు అతడి తపస్సుకు భయపడి తనకు పదవీ భంగం కలుగుతుందేమోనని ఇద్దరు అప్సరసలను ఆ సత్యతవుని తపస్సు భంగం చేయడానికి పంపాడు. తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు వారు సత్యతవుడు తపస్సు చేస్తున్న ప్రదేశానికి చేరుకుని తపస్సుకు భంగం కలిగించేందుకు ప్రయత్నించారు.

### అప్సరసలను శపించిన మహర్షి

అప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా జన్మిస్తారు. మీ వృత్తాంతాన్ని భరతునికి చెప్పి ప్రతి రోజు పారాయణ చేస్తుంటే, క్రమంగా మీరు మీ నిజ స్వరూపాలు పొంది స్వర్గానికి చేరుకోగలరని శాపవిమోచనం వివరించాడు.

భరతునికి ప్రణమిల్లిన అప్సరసలు

అప్పుడు ఆ బాలికలు భరతునితో "ఓ మహానుభావా! మీరు రేగి చెట్లుగా ఉన్న మా నీడన చేరి నాలుగో అధ్యాయం పారాయణ చేశారు. అది విన్న కొద్ది రోజులకు మేము ఆ రూపాన్ని వదలి ఇలా బాలికలుగా మారాం అని చెప్పి ఆయనకు ప్రణమిల్లారు. ఆ తర్వాత వారు నిత్యం భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణ చేసి ఆ పుణ్యఫలంతో తిరిగి అప్సరసలుగా మారి ఇంద్ర లోకం వెళ్లిపోయారు. ఇలా భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని పఠించినవారు మానవులైనా, వృక్షాదులైనా దోష విఅప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా ముక్తి పొందుతారు అని పద్మ పురాణం నాలుగో అధ్యాయాన్ని పారాయణ చేసి సకల శుభాలు పొందుదాం.జై శ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసి చాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందార ంట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహి స్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపిం చడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్ర ్తో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదం ్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఉల్లిపాయతో ఏడుపు: ఇది సెంటిమెంట్ కాదు సైన్స్!



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు పెద్దలు. తక్కువ క్యాలరీలు, విటమిన్లు, మినరల్స్, యాంటీ-ఆక్సిడెంట్లతో నిండి ఉండే ఉల్లిపాయ వంటలకు రుచిని, మనకు ఆరోగ్యాన్ని రెండింటినీ ఇస్తుంది. కూరలు, సలాడ్లు, ఆమ్లెట్లు.. ఉల్లి కలిస్తేనే ఈ వంటలకు అసలైన రుచి! అందుకే మన వంటింట్లో దీనికి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది.

అయితే అదే వంటింట్లో రోజూ జరిగే అతిపెద్ద సెంటిమెంట్ డ్రామా ఏదైనా ఉందంటే... అది ఉల్లిపాయ కోయడమే! ఎంతటి గుండె ధైర్యం ఉన్నవారైనా సరే, చేతిలో చాకు పట్టి ఉల్లిపాయ ముక్కలు చేయడం మొదలుపెడితే చాలు... కళ్లవెంట నీళ్లు కారాల్సిందే. సినిమా సెంటిమెంట్ సీన్లకైనా ఏడవని వాళ్లు కూడా, ఉల్లిపాయ ముందు మోకరిల్లాల్సిందే.

శతాబ్దాల క్రితమే షేక్స్పియర్ సైతం తన 'ఆంటోనీ అండ్ క్లియోపాత్రా' నాటకంలో ఉల్లిపాయ తెచ్చే కన్నీళ్ల బాధను ప్రస్తావించారు. అయితే, ఈ కన్నీళ్ల వెనుక ఎలాంటి సెంటిమెంట్ లేదు, కేవలం సైన్స్ మాత్రమే ఉంది! ఉల్లిపాయను కోసినప్పుడు అది మన కళ్లపై డిక్లేర్ చేసే ఓ చిన్న 'కెమికల్ వార్' (జప్త్రవఎఆఝ్రీ ఝితీ) వల్లే మనకు తెలియకుండానే ఏడుపు వచ్చేస్తుంది.

ఇంతకీ ఉల్లిపాయను కోయగానే కళ్లలో నీళ్లు ఎందుకు తిరుగుతాయి? అంటే.. దీని వెనుక ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుతమైన 'సెల్ఫ్ డిఫెన్స్' (ఆత్మరక్షణ) రహస్యం దాగి ఉంది. దీని గురించి వివరంగా తెలుసుకుందాం రండి.

ఉల్లి ఆత్మరక్షణ వ్యవస్థ: ఉల్లిపాయలు భూమి అడుగున పెరుగుతాయి. అక్కడ మట్టిలో ఉండే ఎన్నో పురుగులు, జీవులు వీటిని ఆహారంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తుంటాయి. ఈ దాడి నుంచి తట్టుకోవడానికి ఉల్లిపాయల్లో ప్రకృతి సిద్ధంగా ఒక అంతర్గత రక్షణ వ్యవస్థ ఉంటుంది.ఈ రక్షణ వలయం ఎలా పనిచేస్తుంది?: ఉల్లిపాయ మొక్క కణాల (గ్రాశ్రీఖత్ జవశ్రీశ్రీం) లోపల వేర్వేరు గదులు ఉంటాయి. ఇందులో ఒక వైపు ఒక ప్రత్యేకమైన ఎంజైమ్ (జుఅఓఎవ) ఉంటే, మరో వైపు ఒక ప్రత్యేకమైన అమినో యాసిడ్ (గూఎఅఅశీ ఖఎఅఎ) దాగి ఉంటుంది.మనం ఉల్లిపాయను కత్తితో కోసినప్పుడు (లేదా ఏదైనా కీటకం దాన్ని కొరికినప్పుడు) ఆ కణాలు ఒక్కసారిగా బద్దలవుతాయి. దాంతో వేర్వేరు గదుల్లో విడిగా ఉన్న ఎంజైమ్, అమినో యాసిడ్ ఒకదానితో ఒకటి కలిసిపోతాయి. ఈ కలయిక వల్ల ఒక రకమైన 'సల్ఫర్ సమ్మేళనం' ఎందుకు వస్తాయి?: గాల్లోకి విడుదలైన ఈ సల్ఫర్ సమ్మేళనం వాయు రూపంలో ప్రయాణించి నేరుగా మన కళ్లను చేరుకుంటుంది. ఇది కంటిపై ఉండే పొరను తాకగానే కళ్లల్లో మంట పుడుతుంది. ఆ మంట నుంచి కళ్లను రక్షించుకోవడానికి మన మెదడు వెంటనే స్పందించి, కన్నీళ్లను ఉత్పత్తి చేయమని కంటి గ్రంథులను ఆదేశిస్తుంది. దాంతో కళ్ల నుంచి నీళ్లు కారడం మొదలవుతుంది.దీనివల్ల కంటికి ఏమైనా నష్టం వాటిల్లుతుందా?: ఉల్లిపాయలు కోసేటప్పుడు వచ్చే కన్నీళ్లు, కళ్లల్లో పుట్టే మంట వల్ల కంటికి ఏమైనా శాశ్వత నష్టం జరుగుతుందా? అని చాలామంది వంట చేసేటప్పుడు ఆందోళన చెందుతుంటారు. కానీ, శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఈ మంట, కన్నీళ్లు తాత్కాలికం మాత్రమే. ఉల్లిపాయ నుంచి విడుదలయ్యే అస్థిర సమ్మేళనం మన కంటికి ఒక స్వల్ప అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనివల్ల మన శరీరం తక్షణమే స్పందించి, తన సహజ రక్షణ వ్యవస్థ అయిన 'రిఫ్లెక్స్ టియరింగ్' (=వటశ్రీవఞ్ ఝతీఅఅష్ర)ను ఆన్ చేస్తుంది. అంటే, ఆ ఘాటైన పదార్థాన్ని కంటి నుంచి బయటకు పంపించడానికి కన్నీళ్లను వేగంగా ఉత్పత్తి చేసి కళ్లను క్లీన్ చేస్తుంది. ఆ సమయంలో కొంత ఇబ్బందిగా అనిపించినప్పటికీ, దీనివల్ల కంటికి లేదా కంటి పొర (జశీతీఅఝ)కు ఎటువంటి శాశ్వత నష్టం జరగదని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.మనకు కన్నళ్లు తెప్పించే ఉల్లి 'రసాయనాలు' ఇవే:లాక్రిమేటర్ (): ఎలాంటి ఎమోషన్స్ (భావోద్వేగాలు) లేకుండానే మన కంటి గ్రంథులను ప్రేరేపించి, నిరంతరంగా కన్నీళ్లు వచ్చేలా చేసే పదార్థాన్ని 'లాక్రిమేటర్' అంటారు. ఉల్లిపాయలలో ఉండే 'అల్లీల్ సల్ఫైడ్' వంటి సల్ఫర్ సమ్మేళనాల వల్లే ఈ ప్రభావం కనిపిస్తుంది. ఇది వెల్లుల్లి, ఉల్లికాడల్లో (కూడా ఉంటుంది.అమైనో ఆమ్లం (: ఉల్లిపాయ కణాలలో ఉండే ఈ ఆర్గానిక్ సమ్మేళనమే (ఇందులో ఒక అమైనో గ్రూప్, కార్బాక్సిల్ గ్రూప్ ఉంటాయి) కన్నీళ్లు తెప్పించే రసాయన చర్యకు ప్రధాన మూలం. ప్రకృతిలో ఇలాంటి 80కి పైగా విభిన్న సైడ్ గ్రూప్స్ ఉండగా, వీటిలో 20 కంటే ఎక్కువ అమైనో ఆమ్లాలు ప్రోటీన్లను ) తయారుచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయిఎంజైమ్ : ఇది ఉల్లిపాయ కణాలలో ఉండే ఒక రకమైన బయోలాజికల్ ప్రోటీన్. మనం ఉల్లిపాయను కోసినప్పుడు, ఈ ఎంజైమ్ ఒక 'జీవరసాయన ఉత్ప్రేరకం' )లా పనిచేసి, అమైనో ఆమ్లంతో జరిగే రసాయన చర్యను వేగవంతం చేస్తుంది. తద్వారా క్షణాల వ్యవధిలోనే కన్నీళ్లు తెప్పించే వాయువు గాల్లోకి విడుదలవుతుంది.ఉత్ప్రేరకం/క్యాటలిస్ట్ (అంటే?: రసాయన శాస్త్రంలో ఒక రసాయన చర్య జరిగే వేగాన్ని పెంచే పదార్థాన్ని ఉత్ప్రేరకం అంటారు. ఇక్కడ ఉల్లిపాయలోని ఎంజైమ్ సరిగ్గా ఇదే పని చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియలో ఆ ఎంజైమ్ స్వయంగా ఎటువంటి మార్పునకు లోనవకుండా, రసాయన చర్య వేగాన్ని ం పెంచి కన్నీళ్లకు కారణమవుతుంది.

# పూజలో కలశాన్ని ఎందుకు ప్రతిష్ఠిస్తారు? త్రిమూర్తుల నివాసంగా భావించే కలశం వెనుక ఉన్న ఆధ్యాత్మిక అంతరార్థం ఇదే!

హిందూ పూజలు, వ్రతాలలో కలశానికి అత్యంత పవిత్రమైన, విశిష్టమైన స్థానం ఉంది. సకల దేవతలను, సానుకూల శక్తులను పూజా స్థలానికి ఆహ్వానించడానికి కలశ స్థాపన చేస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు, వ్రతాలు నిర్విఘ్నంగా జరగడం కోసం కలశాన్ని ఆరాధిస్తారు. అసలు శుభకార్యాల్లో, పూజలు, వ్రతాల్లో కలశాన్ని ఆరాధించడంలో ఉన్న అంతరార్థం ఏంటి, కలశం విశిష్టత గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### త్రిమూర్తుల నివాసం

పూజా కార్యక్రమాల్లో కలశ స్థాపన అనేది సకల దేవతలను ఆహ్వానించడానికి సంకేతం. హిందూ సంప్రదాయంలో ఏ పూజ చేసినా, ఏ శుభకార్యం జరిగినా కలశం తప్పనిసరిగా ఉంటుంది. కలశం ఉంటేనే ఆ పూజకు ఒక ప్రత్యేకమైన పవిత్రత వస్తుంది. కలశం విశ్వానికి, సృష్టికి చిహ్నం.

### త్రిమూర్తుల నివాసం

"కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః ।మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః అని మన పురాణాలలో వివరించి ఉంది. అంటే కలశం ముఖంలో విష్ణువు, కంఠంలో రుద్రుడు, మూలభాగం అంటే అడుగున బ్రహ్మ దేవుడు, కలశం మధ్యలో మాతృగణాలు కొలువై ఉంటారని శాస్త్రం చెబుతోంది. అందుకే కలశాన్ని త్రిమూర్తుల ంగా ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి.

### గంగేచ యమునే చైవ

పూజ ఏదైనా ఆరంభంలో కలశాన్ని స్థాపించిన అందులో జలాన్ని నింపడం సంప్రదాయం. కలశంలో ఉండే నీరు విశ్వానికి, ప్రాణాధారానికి ప్రతీక. కలశంలో నింపే జలం గంగాజలంతో సమానమైన పవిత్రత కలిగి ఉంటాయి. అందుకే కలశంలో నీరు పోసేటప్పుడు "గంగే చ యమునే చైవ గోదావరీ సరస్వతీ ।నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు" అనే మంత్రాన్ని జపించాలి. దీనర్థం ఏమిటంటే ఓ పవిత్ర నదులైన గంగా, యమునా, గోదావరి, సరస్వతి, నర్మదా, సింధు,



కావేరీ నదులారా! దయచేసి ఈ కలశంలోని జలాల్లో ప్రవేశించి ఈ నీటిని పవిత్రం చేయండి" అని సమస్త పుణ్య నదులను ప్రార్థిస్తూ కలశంలోనికి ఆహ్వానించడం.

### కలశానికి ఆధ్యాత్మిక శక్తి ఇలా వస్తుంది

కలశ స్థాపన చేసేటప్పుడు ముందుగా వెండి, రాగి లేదా ఇత్తడి చెంబులో నీటిని నింపి, ఆ నీటిలోకి సమస్త పుణ్య నదులను ఆవాహన చేసి పవిత్రతను చేకుర్చాలి. అనంతరం కలశం పైన కొబ్బరికాయను ఉంచి, దాని చుట్టుతా మామిడాకులు అమర్చాలి.

### పూర్ణత్వానికి సంకేతం

కలశంలో నీరు ప్రాణశక్తి, పైన ఉంచిన కొబ్బరికాయ దైవత్వానికి, మామిడాకులు ప్రకృతికి చిహ్నాలు. ఈ మూడింటి సంగమం సంపూర్ణతకు ప్రతీక! సమస్త విశ్వాన్ని ఒకే పాత్రలో ఆవిష్కరించడమే కలశం విశిష్టత!

### ప్రతికూలతలు పారద్రోలే కలశం

శుభకార్యాలు, పూజలు, దైవిక సంబంధిత కార్యక్రమాలు, వ్రతాలు సందర్భంగా కలశాన్ని స్థాపించడం వెనుక దైవిక రహస్యం ఉంది. అదేమిటంటే ఒకసారి కలశాన్ని స్థాపించగానే ఆ ప్రదేశంలో ఉన్న ప్రతికూల శక్తులు తొలగి, సానుకూల శక్తులు పెరుగుతాయి. అంతేకాదు నిగూఢమైన దైవిక శక్తి కూడా ఆ ప్రాంతంలో సంతరించుకుంటుంది. ఈ శక్తులు శు భకార్యాలు నిర్విఘ్నంగా జరగడానికి తోడ్పడుతాయి. అందుకే శుభకార్యాల్లో కలశ స్థాపన అత్యంత ఆవశ్యకమైన కార్యక్రమం.

### పూజ పూర్తయ్యాక కలశాన్ని ఏం చేయాలి?

శుభకార్యాల్లో ప్రధాన పాత్ర పోషించే కలశాన్ని పూజ పూర్తయ్యాక ఏమి చేయాలి అనే సందేహం చాలా మందికి ఉంటుంది. పూజ మొత్తం పూర్తయ్యాక మంత్రశక్తితో పవిత్రమైన కలశంలో జలాన్ని అందరిమీద సంప్రోక్షణ చేయాలి. అంటే ఆ నీటిని అందరి శిరసు మీద చల్లుకోవాలి. మిగిలిన నీటిని తులసి మొక్కలో పోయాలి. కలశం పైన ఉంచిన కొబ్బరికాయను వినాయకుడి ముందు పగులగొట్టి ఆ ప్రసాదాన్ని అందరు స్వీకరించాలి.ఈ విధంగా పూజలో ఉపయోగించిన కలశాన్ని సద్వినియోగం చేసినప్పుడే చేసిన పూజకు సార్థకత చేకూరు తుంది. పూజాఫలం సంపూర్ణంగా లభిస్తుంది. మన పూజల్లో కలశానికి ఇంతటి ప్రాధాన్యత ఉంది కనుకే అనాదిగా కలశం మన సంప్రదాయంలో భాగంగా కొనసాగుతోంది. ఈ పూజా కలశాన్ని గౌరవించడం మన ఆచార వ్యవహారాలను గౌరవించడమే!

### శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# జింబాబ్వేపై ఇండియా గ్రాండ్ విక్టరీ..

## • వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీ

జింబాబ్వేతో హరారే వేదికగా జరిగిన త్రీ-మ్యాచుల టి20 సిరీస్ లోని ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విన్నింగ్ ట్రాక్ ఎక్కింది. యంగ్ బ్యాటింగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు ఈజీ విక్టరీ అందించాడు. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే భారత బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసింది. వెస్లీ మధ్వేరే (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. చిన్ని టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా.. కకేవలం 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసింది. యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (19 బంతుల్లో 50, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో ఇంటర్నేషనల్ కెరీర్ లో తొలి ఫిఫ్టీ నమోదు చేసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానికి రెండు వికెట్లు దక్కాయి. ఈ గ్రాండ్ విక్టరీతో ఎనిమిది మ్యాచుల తర్వాత ఫైనల్ గా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఖాతాలో ఒక సాలిడ్ విన్ పడింది. 126 రన్స్ ఛేజింగ్ ను ఇండియా పవర్ ఫుల్ గా స్టార్ట్ చేసింది. జింబాబ్వే పేసర్ ముజారబాని ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్ అభిషేక్ శర్మను కేవలం 1 రన్ కే అవుట్ చేసి బిగ్ షాక్ ఇచ్చినప్పటికీ, వైభవ్ సూర్యవంశీ మాత్రం అస్సలు తగ్గలేదు. ఫోర్లు, సిక్సర్ల సునామీ సృష్టిస్తూ కేవలం 18 బంతుల్లోనే విధ్వంసకర హాఫ్ సెంచరీ మార్క్ క్రాస్ చేశాడు. ఈక్రమంలో ఇషాన్ కిషన్ (35) తో రెండో వికెట్ కు 45 పరుగులు జోడించాడు. అయితే ఫిఫ్టీ కంప్లీట్ చేసిన నెక్స్ట్ బాల్ కే వైభవ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత శ్రేయస్ (28 నాటౌట్)



చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. తెలుగుస్టార్ తిలక్ వర్మ (6 నాటౌట్) తో కలిసి తను నాటౌట్ గా నిలిచాడు. వైభవ్ టోర్నడో ఇన్నింగ్స్ తో అతను ఔటైనా, ఇండియా విక్టరీ టార్గెట్ కేవలం ఒక ఫార్మాలిటీగా మారిపోయింది. అంతకుముందు టాస్ గెలిచి ఫస్ట్ బౌలింగ్ ఎంచుకున్న ఇండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ డెసిషన్ ను బౌలర్లు పర్ఫెక్ట్ గా జస్టిఫై చేశారు. యంగ్ పేసర్లు మయాంక్ యాదవ్ (2/18), ప్రిన్స్ యాదవ్ (2/19) చెరో టూ వికెట్లు తీసి జింబాబ్వే బ్యాటింగ్ లైనప్ ను డిస్టర్బ్ చేశారు. ఇండియా బౌలర్ల పిన్ పాయింట్ లైన్ అండ్ లెంగ్త్ ధాటికి జింబాబ్వే చిన్న స్కోరు మాత్రమే మాత్రమే చేయగలిగింది. జింబాబ్వేను అతి తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతోనే ఇండియా మ్యాచ్ లో కంప్లీట్ ఫేవరెట్ గా నిలిచింది. పవర్ ప్లే లోనే రన్ రేట్ ను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లిన వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని చాలా స్పీడ్ గా డిసైడ్ చేసింది. ఈ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో త్రీ-మ్యాచుల సిరీస్ లో ఇండియా 1-0 తో లీడ్ సాధించింది. రెండో టీ20 శనివారం ఇదే వేదికపై జరుగుతుంది.

# మళ్లీ ఇంగ్లాండ్‌లోనే ఫైనల్




## • ఫైనల్ మ్యాచ్ తేదీ వేదికను ప్రకటించిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2027 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఫైనల్ మ్యాచ్ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఈ మ్యాచ్ వచ్చే ఏడాది జూన్ 09 నుంచి 13 దాకా జరగనున్నట్లు ప్రకటించింది. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌ను ఈసారి కూడా ఇంగ్లాండ్‌లోనే నిర్వహించనున్నారు. ఇంగ్లాండ్‌లోని ఓవల్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక కానుంది. ప్రస్తుతం (వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్) నాలుగో రౌండ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చే ఏడాది ఫైనల్ జరుగుతుందని ప్రకటించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్ల మధ్య ఈ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ 2027 జూన్ 9 నుంచి 13 దాకా 'ది ఓవల్' మైదానంలో జరుగుతుంది. కాగా, గతంలో 2021, 2023, 2025 ఫైనల్స్ ఇంగ్లాండ్‌లోనే జరిగాయి. ఈసారి కూడా ఫైనల్ మ్యాచ్‌కు ఇంగ్లాండే ఆతిథ్యం ఇవ్వనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ టోర్నీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా, ఏడింటిలో విజయం సాధించి, కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో విన్నింగ్ పర్సెంటేజీ 87.50తో కంగారూలు టాప్‌లో కొనసాగుతున్నారు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. ఆ జట్టు ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడగా, మూడింటిలో గెలిచి, ఒక టెస్టులో ఓడింది. సౌతాఫ్రికా పాయింట్ పర్సంటేజ్ ప్రస్తుతం 75.00గా ఉంది. న్యూజిలాండ్ (72.22) మూడో స్థానంలో, బంగ్లాదేశ్ (58.33) నాలుగో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుత డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటిదాకా తొమ్మిది మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగింటిలో గెలిచి, మరో నాలుగింటిలో ఓడిపోయింది. ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. దీంతో 48.15 పాయింట్ పర్సంటేజీతో టీమ్‌ఇండియా ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఈ సైకిల్‌లో భారత్ వచ్చే నెలలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఉంది. డబ్ల్యూటీసీ భాగంలో జరగనున్న ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో జట్టు పైకి వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఇప్పటినుంచి భారత్ ఆడనున్న ఒక్క టెస్టులోనూ ఓడిపోకుండా ఆడితేనే ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుంది.

# కామన్వెల్త్ గేమ్స్‌లో ఇండియాకు తొలి పతకం !

గ్లాస్గో వేదికగా జరగనున్న కామన్వెల్త్ గేమ్స్ 2026 ప్రారంభోత్సవానికి ముందే భారత్ తన పతకాల వేటను ఘనంగా మొదలుపెట్టింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన స్టార్ బాక్సర్ లవ్లీనా బొర్గోహైన్ , మహిళల 75 కేజీల విభాగంలో నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. దీంతో భారత్‌కు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. ఈ విభాగంలో కేవలం ఐదుగురు బాక్సర్లు మాత్రమే పోటీ పడుతుండటంతో లవ్లీనాకు బై లభించింది. కామన్వెల్త్ గేమ్స్ నిబంధనల ప్రకారం, బాక్సింగ్ సెమీఫైనల్‌లో ఓడిన ఇద్దరు క్రీడాకారులకు కూడా కాంస్య పతకాలు ప్రదానం చేస్తారు. కాబట్టి, రింగ్‌లోకి దిగకముందే లవ్లీనా పతకం సాధించినట్లైంది. ఆమె జులై 31న జరగనున్న సెమీఫైనల్ బౌట్‌లో తలపడనుంది. ఈ పతకంతో లవ్లీనా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలలో పతకాలు సాధించిన అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో ఆమెకు ఇదే తొలి పతకం కావడం విశేషం. ఈ ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో క్రీడల సంఖ్యను పదికి కుదించారు. బ్యాడ్మింటన్, హాకీ, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలు లేకపోవడంతో భారత బృందం సంఖ్య 125కి తగ్గింది. అయినప్పటికీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లలో భారత్ మంచి ప్రదర్శన కనబరుస్తుందని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

# చైనా ఓపెన్‌లో సింధుకు నిరాశ

జపాన్ ఓపెన్ విజయం ఇచ్చిన జోష్‌లో చైనా ఓపెన్ టోర్నమెంట్ బరిలో దిగిన భారత షట్లర్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. ఈ టోర్నీ రెండో రౌండ్‌లో సింధు ఓడిపోయింది. గురువారం రౌండ్ ఆఫ్ 16లో చైనీస్ బ్యాడ్మింటన్ ప్లేయర్ చెన్‌ను ఢీ కొట్టిన సింధు పోరాడి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో 21-16, 20-22, 18-21 తేడాతో సింధును ఓడించిన చెన్ క్వార్టర్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అయితే ఈ మ్యాచ్‌ను సింధు ఘనంగా ఆరంభించింది. తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది 21-16 తేడాతో ప్రత్యర్థి చెన్‌పై సింధు నెగ్గింది. ఇక రెండో సెట్‌లో చెన్ పుంజుకుంది. సింధుకు గట్టి పోటీనిస్తూ పోరాడింది. అయినప్పటికీ సింధు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఆమె కూడా ధీటుగా బదులిచ్చింది. దీంతో హోరాహోరీగా సాగింది. అయితే సెట్ ఆఖర్లో 20-22 స్వల్ప తేడాతో సింధుపై చెన్ నెగ్గింది. దీంతో చెరో సెట్ సొంతం చేసుకున్నారు. ఇక ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. ఇక మూడో సెట్‌లో కూడా సింధు గట్టిగా పోరాడింది. కానీ ప్రత్యర్థిపై కాస్త పైచేయి సాధించిన చెన్ ఈ సెట్‌ను 18- 21తో గెలుచుకొని మ్యాచ్‌లో విజయం సాధించింది. దీంతో సింధు ఇంటిబాట పట్టింది.



# సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో ధనాధన్!




## సెప్టెంబర్‌లో అఫ్గాన్‌తో ధనాధన్!

## భారత్‌తో సిరీస్‌కు షెడ్యూల్ ఖరారు

## అఫ్గాన్ స్వదేశీ సిరీస్‌కు న్యూఢిల్లీ ఆతిథ్యం

న్యూఢిల్లీ : ఇటీవల స్వదేశంలో అఫ్గనిస్తాన్‌తో ఓ టెస్టు, మూడు వన్డేల సిరీస్ ఆడిన టీమ్ ఇండియా... ఈ ఏడాది సెప్టెంబర్‌లో అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది. అఫ్గనిస్తాన్ గతంలో భారత్ వేదికగా (లక్నో, డెహ్రాడూన్, గ్రేటర్ నోయిడా) స్వదేశీ సిరీస్‌లు ఆడినా, భారత్‌తో పోటీపడలేదు. అఫ్గనిస్తాన్ స్వదేశీ సిరీస్‌కు న్యూఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుండగా.. తొలిసారి భారత్ విదేశీ సిరీస్‌ను స్వదేశంలో ఆడనుంది. సెప్టెంబర్ 13, 15, 17న ఫిరోజ్ షా కోట్ల స్టేడియంలో మూడు టీ20లను షెడ్యూల్ చేశారు. అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటించలేదు. శ్రీలంకతో టెస్టు సిరీస్ ఆగస్టు 27న ముగియనుండగా.. జపాన్‌లో ఆసియా క్రీడలు సెప్టెంబర్ 24 నుంచి ఆరంభం కానున్నాయి. ఈ విరామంలో అఫ్గనిస్తాన్‌తో భారత్ టీ20 సిరీస్‌లో తలపడనుందని సమాచారం.

# 'విద్యార్థుల కష్టానికి ప్రతిఫలం దక్కాలి'.. వైరలవుతున్న సచిన్ పోస్ట్..!



నీట్ పేపర్ లీకేజీపై జవాబుదారీతనం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులకు క్రికెట్ దిగ్గజం సచిన్ లటెండూల్కర్ మద్దతు తెలిపాడు. విద్యా వ్యవస్థలో ప్రక్షాళన కోరుతూ జంతర్ మంతర్ వద్ద నిరసన చేపడుతున్న వారికి న్యాయం చేయాలని సూచిస్తూ ఎక్స్‌లో సచిన్ సుదీర్ఘ పోస్ట్ పెట్టాడు. కష్టపడి చదివే విద్యార్థులకు తగిన ప్రతిఫలం లభించే సంస్కృతిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మాస్టర్ బ్లాస్టర్ పేర్కొన్నాడు. తన ఆటతో కోట్లాదిమంది మనసులు గెలుచుకున్న సచిన్.. కేంద్రానికి సూచనలు చేస్తూ పెట్టిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరలవుతోంది. పోలీసుల లాఠీలకు ఎదురొడ్డి మరీ జంతర్ మంతర్ వద్ద నిరసనలు తెలుపుతున్న విద్యార్థిలోకానికి మద్దతు వెల్లువెత్తుతోంది. తాజాగా క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ విద్యార్థులకు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. స్టూడెంట్స్ తమ కష్టానికి ప్రతిఫలం దక్కనప్పుడు నిరాశకు లోనవుతారు. అప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది అని సచిన్ తెలిపాడు. ఈ సందర్భంగా ప్రొఫెసరైన తన తండ్రిని గుర్తు చేసుకున్నాడు క్రికెట్ గాడ్.

# బోల్డ్ సన్నివేశాల్లో నటించలేను: కాజల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మరోసారి తన వ్యక్తిగత అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. సినిమాల్లో బికినీ, బోల్డ్ సన్నివేశాలు, రొమాంటిక్ సీన్స్‌పై ఇటీవల జరుగుతున్న చర్చల మధ్య ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా పెళ్లి తర్వాత హీరోయిన్లు గ్లామర్ పాత్రలు చేయడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో కాజల్ స్పందించిన తీరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న కాజల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కెరీర్ ప్రారంభం నుంచే తాను బికినీ లేదా అతిగా బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి ఆసక్తి చూపలేదని తెలిపారు. అలాంటి పాత్రలు చేయడం తనకు వ్యక్తిగతంగా అసౌకర్యంగా అనిపిస్తుందని, అందుకే ఎన్నో భారీ చిత్రాలను కూడా వదులుకున్నానని వెల్లడించారు. సినిమాల కోసం లేదా డబ్బు కోసం నా వ్యక్తిత్వాన్ని మార్చుకోలేను. నాకు కొన్ని విలువలు, సిద్ధాంతాలు ఉన్నాయి. వాటిని నేను ఎప్పుడూ రాజీ పడను. తెరపై బోల్డ్ సీన్స్ చేయాల్సిన అవసరం ఉందని నేను భావించను అని కాజల్ స్పష్టం చేశారు. తల్లి అయిన తర్వాత తన ఆలోచనల్లో మరింత మార్పు వచ్చిందని కూడా ఆమె తెలిపారు. తన కుమారుడు నీల్ కిచ్లూ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వపడాలని కోరుకుంటానని, తన నటించిన పాత్రల గురించి భవిష్యత్తులో తన బిడ్డకు వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో కథలు, పాత్రల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

## విశ్వనాథం అండ్ సన్స్ నుంచి కొత్త లుక్ విడుదల




కోలీవుడ్ స్టార్ హీరో సూర్యకు తమిళంతో పాటు తెలుగులోనూ భారీ అభిమాన వర్గం ఉంది. ఇటీవల విడుదలైన 'వీరభద్రుడు' సినిమాతో మాస్ హిట్ అందుకున్న ఆయన, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్య పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం విడుదల చేసిన కొత్త పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా బ్రౌన్ కలర్ సూట్‌లో సూర్య కనిపించిన స్టైలిష్ లుక్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. చాలా కాలం తర్వాత సూర్యను ఇలాంటి క్లాస్, వింటేజ్ స్టైల్‌లో చూడటం ఫ్యాన్స్‌కు ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ పోస్టర్లతో సినిమాపై మరింత హైప్ పెంచిన మేకర్స్ మరో సర్‌ప్రైజ్ కూడా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో, ఈ కొత్త పాటపై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలను కలగలిపిన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. సూర్యను కొత్త కోణంలో చూపించే ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సూర్య బర్త్‌డే పోస్టర్లు ట్రెండింగ్‌లో ఉండగా, సాయంత్రం విడుదల కానున్న రెండో సాంగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## టాక్సిస్ ..భిన్నమైన కథాంశంతో రూపొందించిన చిత్రం



కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, 'టాక్సిక్' ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇటీవల విడుదలైన 'మనసాగదే' పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రాజకీయ ఎంట్రీ ఆధారంగా జననాయగన్



తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ మూవీ సమస్యలను దాటుకుని ఎట్టకేలకు విడుదలైంది. దళపతి వెట్రి కొండాన్ (విజయ్) ఓ ఖైదీగా జైలు జీవితాన్ని గడుపుతుంటాడు. ఓ వ్యాపారవేత్తని అంతం చేయడానికి జైలుపై పడిన ముఠాని ఎదురించి నిజాయతీ కలిగిన జైలు అధికారి (గౌతమ్ మేనన్) దృష్టిని ఆకర్షిస్తాడు. ఆ అధికారి సాయంతో ఆగస్టు 15న క్షమాభిక్ష కింద బయటకొస్తాడు వెట్రి. అంతలోనే ఆ అధికారి ఓ ప్రమాదంలో మరణిస్తాడు. దాంతో అతని కుమార్తె విజ్జి (మమిత బైజు)ని పెంచే బాధ్యతని వెట్రి తన భుజాన వేసుకుంటాడు. చిన్నప్పుడు తల్లి దారుణ హత్యని ప్రత్యక్షంగా చూసిన విజ్జి ప్రతి చిన్న విషయానికీ భయంతో వణికిపోతుంటుంది. ఆమెను ధైర్యవంతురాలిగా మార్చి, సైన్యంలో చేర్పించాలని నిర్ణయించుకుంటాడు. అందుకోసం శిక్షణ కూడా ఇప్పిస్తుంటాడు. ఇంతలో జాన్ హిమ్లర్ (బాబీ దేవోల్) విజ్జిని లక్ష్యంగా చేసుకుని ఆమెని అంతం చేయాలని తన ముఠాని పంపుతాడు. ఇంతకీ విజ్జిని జాన్ హిమ్లర్ లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి? హిమ్లర్ ఎవరు? అతన్ని వెట్రి కొండాన్ ఎలా ఎదిరించాడు?విజ్జిలోని భయాన్ని పోగొట్టి ఆమెని ధైర్యవంతురాలిగా మార్చాడా?లేదా? విద్వేషాల్ని రగిలించడానికి పతకం వేసిన జాన్ హిమ్లర్ అసలు లక్ష్యమేమిటి?ఆయనకీ రాజకీయ నాయకుడు రోజా రంగస్వామి (ప్రకాశ్‌రాజ్)కీ మధ్య సంబంధం ఏమిటన్నది కథ. తెలుగులో విజయంతమైన 'భగవంత్ కేసరి' స్ఫూర్తితో రూపొందిన చిత్రమిది. ఇది మక్కీకి మక్కీ రీమేక్ కానప్పటికీ... ఆ కథలోని ఆత్మ, పాత్రలు పక్కాగా కనిపిస్తాయి. దాంతో తెలుగు ప్రేక్షకులకు అడుగడుగునా 'భగవంత్ కేసరి' సినిమానే గుర్తొస్తుంది.విజయ్ రాజకీయ అజెండా, మితిమీరిన వాణిజ్యాంశాల మధ్య కథలోని అసలు ఆత్మ నలిగిపోయింది. తమిళనాడు ఎన్నికలకు ముందు రూపొందిన ఈ సినిమా విజయ్ రాజకీయ ఆలోచనల్ని, అజెండాని మాత్రం పక్కాగా తెరపై ఆవిష్కరించింది. ఆయనకు రాజకీయంగా లబ్ది చేకూర్చే విషయాలు సినిమాలో అడుగడుగునా కనిపిస్తాయి. ఓ సన్నివేశంలో తమ్ముడూ... అంటూ విజయ్ చేతికి చెర్నాకోల అందిస్తారు ఎంజీఆర్. శత్రువుల భరతం పట్టు అన్నట్టుగా! అవన్నీ విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ కార్యకర్తలకూ, ఆయన అభిమానులకూ నచ్చే విషయాలే.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నేపథ్యంలో తెలుగులో రూపొందించిన సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం. అయితే 'జన నాయకుడు'లో ఆ సన్నివేశాలు అంత ప్రభావం చూపించవు. విజ్జి పాత్రలో చోటు చేసుకునే మార్పు మాత్రం తెలుగుకు దీటుగానే తమిళంలో రూపొందింది. డ్యాన్సులతోనూ, పంచ్ డైలాగులతోనూ, మేనరిజమ్స్‌తోనూ విజయ్ అదరగొట్టారు. ముఖ్యంగా కచ్చేరీ పాటలో ఆయన వేసిన స్టెప్‌లు అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. విజ్జి పాత్రలో మమిత బైజు మంచి నటనని ప్రదర్శించారు. పతాక సన్నివేశాల్లో ఆమె చేసిన పోరాటాలు ఆకట్టుకుంటాయి. పూజా హెగ్డే పాత్ర పరిధి తక్కువే కానీ, ఆమె తెరపై హుందాగా కనిపించారు. బాబీ దేవోల్ పాత్రలో బలం ఉంది. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఆయన పాత్రలో చోటు చేసుకునే మార్పు మంచి డ్రామాని పండిస్తుంది. ప్రియమణి పాత్రలో మలుపు ఆకట్టుకుంటుంది. ప్రకాశ్‌రాజ్, నాజర్, గౌతమ్ మేనన్ పాత్రల పరిధికి తగ్గట్టుగా నటించారు.

## రణ్‌వీర్ ప్రళయ్‌లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'ప్రళయ్'పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు.రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. 'ప్రళయ్' చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.





# 'చెన్నై లవ్ స్టోరీ'కి భారీ క్రేజ్.. హాట్ కేకుల్లా అమ్ముడైన ప్రీమియర్ టికెట్లు

యువతరం కథానాయకుడు కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రేపు జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాకు ఒకరోజు ముందుగా ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని ప్రధాన కేంద్రాల్లో టికెట్లు పూర్తిగా అమ్ముడై, షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి.ప్రేక్షకుల నుంచి వస్తున్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పలు థియేటర్ల యాజమాన్యాలు అదనపు స్క్రీన్లను జోడిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్, ఏఎంబీ సినిమాస్, పీవీఆర్ వంటి ప్రముఖ మల్టీప్లెక్సులతో పాటు విజయవాడ, వైజాగ్, కాకినాడ, రాజమండ్రి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియాలో చిత్ర బృందం ఈ విషయాన్ని ప్రకటిస్తూ, షోలు సోల్డ్ అవుట్ అయినట్లు వెల్లడించింది.గతంలో కొన్ని చిత్రాలకు ఫలించిన పెయిడ్ ప్రీమియర్ల వ్యూహం, 'చెన్నై లవ్ స్టోరీ' విషయంలోనూ భారీ విజయాన్ని అందుకుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, రేపు విడుదల కానున్న ఈ చిత్రానికి ఘనమైన ఓపెనింగ్స్ ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద, విడుదలకు ముందే హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా ప్రేక్షకులలో భారీ అంచనాలను నెలకొల్పింది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించగా, ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు. కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలను దర్శకుడు రవి నంబూరితో కలిసి నిర్మాత సాయి రాజేష్ పంచుకోవడం విశేషం. 'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సాయి రాజేష్ అందిస్తున్న కథ కావడంతో 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఈ ప్రేమకథ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com